RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 26 డిసెంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:174

## 'అధికారం లేదా పదవి కంటే నేను పార్టీ కార్యకర్తగానే ఉండాలనుకుంటున్నాను

### ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు



బెంగళూర్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం, పదవుల కంటే పార్టీ కార్యకర్తగా ఉండటమే తనకు ఎంతో విలువనిస్తుందన్నారు. 'అధికారం లేదా పదవి కంటే నేను పార్టీ కార్యకర్తగానే ఉండాలనుకుంటున్నాను. అది నాకు శాశ్వతం. అలా ఉండటమే నాకు ఇష్టం. నేను 1980 నుంచి పార్టీ కార్యకర్తగానే ఉన్నాను. గత 45 ఏండ్లుగా నిరంతరం పార్టీ కోసమే కష్టపడి పనిచేస్తున్నాను' అని అన్నారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ డీకే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పదవికి సంబంధించి అధికార భాగస్వామ్య ఒప్పందం గురించి అడగ్గా.. 'మా మధ్య ఏం చర్చలు జరిగాయో నేను వెల్లడించలేను. రాష్ట్రంలో మేము కలిసి ఓ బృందంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. ఇందుకోసం పార్టీలోని ప్రతి కార్యకర్త తీవ్రంగా కృషి చేశారు. హైకమాండ్ మాకు స్వేచ్ఛనిచ్చింది. మాకు అండగా ఉంటున్న కర్ణాటక ప్రజలకు మేము రుణపడి ఉంటాము. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని డీకే వివరించారు.

## గచ్చిబౌలిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్



గచ్చిబౌలి ప్రాంతంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఇందిరా, పాస్టర్ బెంజిమన్ తదితరులు పాల్గొన్నారుటీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ (స్కోలింగ్ పాయింట్స్× క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు× జీసస్ క్రైస్తవులకు మాత్రమే కాదు, యావత్ ప్రపంచానికి దేవుడు× దేశంలో ప్రతి పౌరుడికి తన మతాన్ని, తన దేవుడిని ప్రార్థించే సంపూర్ణ స్వేచ్ఛ ఉంది× యువత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.× జీసస్ జీవితం, ఆయన చరిత్ర మానవాళికి గొప్ప సందేశం× మానవాళి ఉన్నంతకాలం జీసస్ ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటారు× అన్ని మతాలను సమానంగా, గౌరవంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ× మతాలను కించపరిచే చర్యలకు అవకాశం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కఠినమైన చట్టం తీసుకురాబోతున్నారు





ప్రజాబలం

# ప్రజలందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది

## మొబైల్, ఇంటర్నెట్ వాడే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది: ప్రధాని మోడీ



లఖ్ నవూ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ప్రపంచం మొత్తం బ్ర మ్మోస్ క్షిపణుల సామర్థ్యం చూసిందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. ప్రజలందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని అన్నారు. వాజ్ పేయీ జయంతి సందర్భంగా లఖ్ నవూలో జాతీయ ప్రేరణ స్థల్ ప్రారంభం చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ్, అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహాలు, విగ్రహాలతో పాటు మ్యూజియాన్ని, రూ. 230 కోట్లతో 65 ఎకరాల్లో జాతీయ స్మారకం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా లఖ్ నవూలో మోడీ మాట్లాడుతూ.. బ్ర మ్మోస్ క్షిపణులు లఖ్ నవూలోనే తయారవుతున్నాయని, లఖ్ నవూలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉందని తెలియజేశారు. మొబైల్, ఇంటర్నెట్ వాడే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉందని అన్నారు. భారత్ అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా 11 ఏళ్లలో మారిందని, మొబైల్ ఫోన్లు ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంగా ఉందని ప్రశంసించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ్, అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహాలు, గొప్ప స్ఫూర్తినిస్తాయని, డిసెంబర్ 25న ఇద్దరు మహనీయులు జన్మించారని అన్నారు. భారత ఏకత్వానికి వాజ్ పేయీ, మదన్ మోహన్ మాలవీయ కృషి చేశారని, ప్రజల ప్రతి అడుగు జాతి నిర్మాణం దిశగా ఉండాలని ప్రేరణస్థల్ సందేశం ఇస్తుందని సూచించారు. నేతల విగ్రహాలు ఎంత ఎత్తు ఉన్నాయో.. వాటి వల్ల కలిగే ప్రేరణ అంత కంటే గొప్పదని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ కలల సాకారానికి సంకల్పం తీసుకోవాలని మోడీ కోరారు.

## 26 డిసెంబర్ 2025 శుక్రవారం

# వాజపేయి –,విశాఖ ఉక్కు

స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమంగా ఏర్పడ్డ తొలి కాంగ్రేసేతర ప్రభుత్వ విదేశాంగ విధానం గూర్చి తెలుసుకోవడానికి సకల దేశాలు సహజంగానే ఎంతో ఆసక్తితో ఎదురు చూశాయి. విదేశాంగ విధానంలో నూతన ఒరవడికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెబుతూ, తాము నెహ్రూ విధానానికి భిన్నంగా ఏ రకమైన మార్పులు తీసుకోరావడం లేదని విదేశీ వ్యవహారాల మంత్రి అటల్ బిహారి వాజపేయి చెప్పడం సంచలనం సృష్టించింది. సోవియట్ యూనియన్‌తో మన మైత్రి యథా ప్రకారం కొనసాగుతుందని, భారత దేశ ఉక్కు పారిశ్రామిక రంగంలో రష్యా పాత్ర కించిత్ కూడా తగ్గబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్టణంలో నెలకొల్పనున్న ఉక్కు పరిశ్రమలో రష్యా మరింత కీలక పాత్ర వహించనున్నట్లుగా 1977లో పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్వహించిన దౌత్యవేత్తల సమావేశంలో వాజపేయి వెల్లడించారు.

భిలాయి, బొకారో ఉక్కు పరిశ్రమల తర్వాత భారత్ సోవియట్ పై ఆధారపడడం తగ్గించి ఇతర దేశాల వైపు చూస్తున్నట్లుగా పలువురు అనుమానించారు. దీనికి తగినట్లుగా రూర్కేలా, దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమలకు జర్మనీ, బ్రిటన్ సహాయం నేపథ్యంలో, జనసంఘ్ నేత, మేధావి అయిన వాజ్ పేయి సహజంగా మార్పును స్వాగతించవచ్చని పలువురు దౌత్యవేత్తలు భావించారు. అయితే ఆనాటి సోవియట్ యూనియన్ విదేశాంగ మంత్రి గ్రోమికోకు పంపిన ఒక సందేశంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఇరు దేశాల మధ్య మైత్రికి మరో వారధిగా మారనుందని వాజపేయి పేర్కొన్నారు. ఆ రకంగా ప్రారంభమైన విశాఖ ఉక్కు అనేక అవరోధాలను ఎదుర్కొంటూ నవరత్న ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటిగా ఎదిగింది. ఈ విశాఖ ఉక్కులో పని చేసిన అనుభవంతో గల్ఫ్ దేశాలకు వచ్చిన కొందరు ఇంజనీర్లు మరింత ఉన్నత స్థానాలకు ఎదిగారు.

ఇక వర్తమానానికి వస్తే, వాజపేయి వారసుడిగా వచ్చిన నరేంద్ర మోదీది విభిన్న వైఖరి. పూర్తిగా ప్రైవేటీకరణ వైపు అమిత ఆసక్తి కనబరుస్తున్న మోదీ సర్కారు లాభదాయకమైన సంస్థలలో ఒకటిగా ఉన్న విశాఖ ఉక్కును విక్రయించాలని నిర్ణయించింది. అయితే ఇది విధాన నిర్ణయమని అందరు చేతులు ముడుచుకోని కూర్చోవడం విస్మయం కల్గిస్తుంది. నవరత్న ప్రభుత్వరంగ సంస్థలలో ఒకటయిన విశాఖ ఉక్కును ప్రభుత్వాలు ఎంత నిర్దయగా, వ్యూహాత్మకంగా దెబ్బతిసాయో అందరికీ తెలుసు.

లక్ష్మి మిట్టల్ లాంటి భారతీయ ఉక్కు పారిశ్రామికవేత్తలు విదేశాలలో సైతం ఉక్కు రంగంలో రాణిస్తుండగా దేశంలోని ప్రఖ్యాత ప్రభుత్వరంగ సంస్థలలోని ఉక్కు పరిశ్రమలు దీవాలా తీస్తుండడం గమనార్హం. ప్రైవేటు సంస్థలకు చివరకు గల్ఫ్ దేశాలకు చెందిన కొన్ని అనామక సంస్థలకు కూడా ఖనిజ గనులను ఉదారంగా కేటాయించిన మోదీ సర్కారు విశాఖ ఉక్కుకు మాత్రం ఇనుప ఖనిజాల గనులు కేటాయించలేదు! సొంత గనులు కేటాయించక పోవడమే విశాఖ ఉక్కు మనుగడకు ఎసరు పెట్టింది. గనుల కేటాయింపు ఉన్న ప్రైవేటు సంస్థలు సగటున రూ. 1500 ముడి సరుకు కొరకు వెచ్చిస్తుండగా, కేటాయింపు లేని విశాఖ స్టీల్ రూ.7000 వరకు వెచ్చిస్తుంది. మొత్తంగా ఆ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థం, ఆర్థిక నివేదికలు వగైరా నిశితంగా పరిశీలిస్తే దాని నష్టాలకు ప్రభుత్వ విధానాలు కారణం కానీ సంస్థ కాదని స్పష్టమవుతుంది.

భారత్ వలే కాకుండా గల్ఫ్ దేశాలు పూర్తిగా పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తాయి, కనీసం ఆదాయపు పన్ను కూడ లేకుండాసరళీకృత విపణి వ్యవస్థ ఇక్కడ అమలులో ఉంది. భారతదేశంలో ఇనుము తదితర ఖనిజ సంపద ఉన్నట్లుగా గల్ఫ్ దేశాలలో అపార చమురు నిక్షేపాలు ఉన్నాయి. రిగ్గింగ్ మొదలు ఉత్పత్తి, విక్రయాల వరకు ప్రతిదీ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సమర్థంగా నిర్వహిస్తూ ప్రపంచంలోనె అగ్రగామిగా నిలిచాయి. యుద్ధాలు, సంక్షోభాలు, ఆర్థిక వ్యవస్థల ఉత్థాన పతనాలు మొదలైన అనేక కీలక ఘట్టాల మధ్య కూడ ఈ సంస్థలు గణనీయమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలను పరోక్షంగా శాసించే స్థాయికి ఎదగగా భారతదేశంలో మాత్రం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక గుదిబండగా పరిగణించడాన్ని ఏమనుకోవాలి?

ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణలో పాలకులకు చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, నిజాయితీ కొరవడితే ఎంత గొప్ప వాణిజ్య అవకాశాలు ఉన్నప్పటికి ప్రయోజనం ఉండదని చెప్పడానికి విశాఖ ఉక్కే ఒక నిదర్శనం.

# అంతర్రాష్ట్ర శిశు అక్రమ రవాణా ముఠా అరెస్ట్

## ఇద్దరు నవజాత శిశువులను సురక్షితంగా రక్షించడంతో పాటు 11 మంది నిందితులను అరెస్ట్



**ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ డిసెంబర్ 25 :మియాపూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఎస్ఓటీ (ఎస్ఓటి) బృందంతో కలిసి హైదరాబాద్ కేంద్రంగా పలేళ్లుగా కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్రాష్ట్ర శిశు అక్రమ రవాణా ముఠాను ఛేదించారు.ఈ ఘటనలో ఇద్దరు నవజాత శిశువులను సురక్షితంగా రక్షించడంతో పాటు 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు.విస్వసనీయ సమాచారం మేరకు శిశువుల అక్రమ విక్రయాల్లో పాల్గొంటున్న ముఠాపై వల పన్ని,మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన నిందితులను వారి అనుచరులతో కలిసి అదుపులోకి తీసుకున్నారు.పేదరికంలో ఉన్న కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని డబ్బు ఆశ చూపి శిశువులను కొనుగోలు చేసి,పిల్లలు లేని సంపన్న కుటుంబాలకు భారీ మొత్తాలకు విక్రయించడమే ఈ ముఠా మోదస్ ఆపరెండీగా పోలీసులు వెల్లడించారు.ఈ కేసులో ప్రధాన నిందితులుగా వ్యవహరిస్తున్న బాబు రెడ్డి,గంగాధర్ రెడ్డి ఇప్పటికే సైబరాబాద్,రాచకొండ,హైదరాబాద్ కమిషనరేట్ల పరిధిలో అనేక కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌తో పాటు తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా ప్రాంతాల నుంచి అక్రమంగా శిశువులను తెచ్చి హైదరాబాద్‌లో విక్రయించేందుకు ప్రయత్నించిన సమయంలో నిందితులను పట్టుకున్నారు.రక్షించబడిన ఇద్దరు నవజాత శిశువులను అమీర్‌పేట్‌లోని శిశు విహార్‌కు అప్పగించారు.ఈ అరెస్టులు మాధాపూర్ జోన్ డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ పర్యవేక్షణలో జరగగా,సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను అభినందించారు.

## ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహా ఆవిష్కరఅటల్ జీ దూరదృష్టిగల నాయకత్వం,

# సుస్థిర పరిపాలన వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తి



**ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ డిసెంబర్ 25 ;మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని 'అటల్ స్మృతి వర్ష్' సందర్భంగా, ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమానికి త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి , బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూదేశానికి అటల్ జీ అందించిన అపూర్వ సేవలు, ఆయన దూరదృష్టిగల నాయకత్వం, సుస్థిర పరిపాలనతో పాటు ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన నెలకొల్పిన చిరస్థాయి వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు.. అటల్ బిహారీ వాజ్‌పేయి జీ జయంతిని పురస్కరించుకొని, అటల్ స్మృతి వర్ష్ సందర్భంగా ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన విగ్రహదాతలకు, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ రోజు దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జీ జయంతిని 'గుడ్ గవర్నెన్స్ డే'గా జరుపుకుంటున్నాం. సుపరిపాలనకు అటల్ జీ జీవితం నిలువెత్తు నిదర్శనం.1980లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించినప్పుడు, పార్టీకి తొలి జాతీయ అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువమోర్చా అధ్యక్షుడిగా గౌరవనీయులు ఇంద్రసేనా రెడ్డి సేవలందించారు.ఆ రోజుల్లో నేను కూడా యువమోర్చాలో కార్యదర్శిగా పనిచేశాను. అటల్ బిహారీ వాజ్‌పేయి గారితో కలిసి పనిచేసే అవకాశం దక్కడం ఒక అదృష్టం. అలాగే, నేడు ఆయనను స్మరించుకోవడం మరో అదృష్టంగా భావిస్తున్నాను.విలువలతో కూడిన రాజకీయాలకు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతీక. రాజకీయాల్లో విమర్శలు ఎంత కఠినంగా చేసినా, వ్యక్తిగతంగా ఎవరినీ అవమానించని గొప్ప సంస్క ృతి ఆయనలో కనిపించేది.పార్లమెంటులో అప్పటి ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శించినప్పటికీ, వాజ్ పేయి వాగ్ధాటికి ముగ్ధులైన నాటి ప్రధాని నెహ్రూ ఓ కార్యక్రమంలో కలిసినప్పుడు అభినందించారు.కానీ నేడు తెలంగాణ రాజకీయాల్లో ఆ సంస్క ృతి కనిపించడం లేదు. దురదృష్టవశాత్తు నేటి రాజకీయాల్లో ఆ విలువలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. రాజకీయ విమర్శల పేరుతో కొందరు నాయకులు బూతులు, దిగజారుడు భాషను ఉపయోగిస్తూ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తుండటం బాధాకరం.ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంటులో కేవలం ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోతానని తెలిసినా, ఇతర పార్టీల ఎంపీలు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నైతిక విలువలకు కట్టుబడి అధికారాన్ని వదులుకున్న మహానాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి.స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం చేసి, అన్ని రాష్ట్రాలను ఒకటిగా అనుసంధానం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు అటల్ జీ.మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు, పేద ప్రజలకు లక్షల సంఖ్యలో ఇళ్లు నిర్మించి సామాజిక న్యాయానికి బలమైన పునాది వేశారు.అటల్ బిహారీ వాజ్‌పేయి ఆలోచనలు, ఆయన చూపిన పాలనా మార్గమే నేడు ప్రధాని నరేంద్ర మోదీ గారి పాలనలో కొనసాగుతోంది. జాతీయ రహదారులు, మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలన్నింటిలోనూ అటల్ జీ స్ఫూర్తి స్పష్టంగా కనిపిస్తుంది.పార్లమెంటరీ చర్చలను అటల్ బిహారీ వాజ్‌పేయి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారు. నేటి యువత అటల్ జీని ఆదర్శంగా తీసుకోవాలి. భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన అపూర్వ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి.అలాంటి మ న్నత నాయకుడి విగ్రహాన్ని ఎల్‌బీ నగర్‌లో ఆవిష్కరించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు.

# కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని మోదీ



న్యూ డిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక చర్చిల్లో ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం క్రైస్తవ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని కేథడ్రల్ చర్చ్ ఆఫ్ ది రిడెంప్షన్ లో ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభు యేసుకి ప్రధాని మోదీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఢిల్లీలోని కేథడ్రల్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆనందం, ఉత్సాహాన్ని పంచే పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు.

# ఫుట్ పాత్ లు ఆక్రమించుకొని వ్యాపారం..

## చూడనట్లు చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి ట్రాఫిక్ పోలీసులు




**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 25 నగరానికి బొడ్డున ఉన్న కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్లే దారిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న చిన్న చిన్న డబ్బాలు వాటి వైపు జిహెచ్ఎంసి, టాపిక్ పోలీసులు కన్నెత్తి చూడక పోవడం తో వ్యాపారుల వల్ల రోడ్ల పైన నడుస్తున్న ప్రయాణికులు టెర్మినల్ లోకి వెళ్లాలంటే తల ప్రాణం తోకకు వస్తుంది.ఒకవైపు అదే రోడ్డులో ఆటోలు ఆగి ఉండటం వార్తికి తోడూ బస్సులు రాకపోకలు సాగడం మూలంగా ప్రయాణికులు రైలు దిగి బస్ టర్మల్లోకి వెళ్లాలన్న రోడ్డు పైకి రావాలన్న అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది అని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న డబ్బాలని డబ్బాలలో చాయి తో, పాటు గుట్కాలు కూడా అమ్ముతున్నట్లు విస్వసనీయ సమాచారం. ఇంత తతంగం జరుగుతున్న కనీసం టాపిక్ పోలీసులు గాని స్థానిక పోలీసులు గాని ఇటు ఆర్టిసి అధికారులు కానీ వారిపై చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శలువిన వస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు చిన్నచిన్న కేసులతో సరిపెడుతున్నట్లు సమాచారం.ఇప్పటికైనాను పోలీస్ శాఖ స్పందించి డబ్బాలను తొలగించవలసిందిగా పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

# మానసిక వికలాంగురాలిపై అత్యాచారం



మహబూబ్ నగర్: డిసెంబర్ 25 మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని ఓ గ్రామంలో మానసిక వికలాంగురాలిపై అత్యాచారం జరిగింది. కొన్ని నెలలుగా మానసిక వికలాంగురాలైన యువతిపై ఓ యువకుడు పలుమార్లు అత్యాచారం చేశాడు. కోతి కరవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి బాధితురాలును కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వైద్యులు అనుమానంతో పరీక్షలు చేయడంతో ఐదు నెలల గర్భవతి అని నిర్ధారణ అయ్యింది. అదే గ్రామానికి చెందిన పరమేష్ అనే వ్యక్తి బెదిరించి తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని బాధితురాలు తెలిపింది. పరమేశ్‌తో పాటు మరో వ్యక్తి కూడా ఉన్నట్లు గ్రామస్థుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా గర్భం తీయించడానికి తొమ్మిది లక్షల రూపాయల బేరం కుదిరినట్లుగా సమాచారం. గతంలో మహబూబ్ నగర్ జిల్లాలోని ఓ గ్రామంలో దళిత యువతిపై హత్యాచారం మరవక ముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది

# తెలంగాణకు పట్టిన పెద్ద శని మాజీ సీఎం కెసిఆర్ కుటుంభం: కేంద్రమంత్రి బండి సంజయ్



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 25 ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా మాట్లాడాలని.. దిగజారి కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. మాజీ సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరికాదని అన్నారు. బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కెసిఆర్ అని.. తెలంగాణకు పట్టిన పెద్ద శని మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం అని విమర్శించారు. శని కాబట్టే కెసిఆర్ ను ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని, సిఎం రేవంత్ రెడ్డి తిట్టడం వెనుక.. కెసిఆర్ కు సానుభూతి పెంచే కుట్ర ఉందని బండి తెలియజేశారు. తెలంగాణలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టకుంటున్నారని, ఇద్దరు మంత్రులపై కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందని పేర్కొన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని బండి సంజయ్ హెచ్చరించారు.

# షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం

## యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం



ఢాకా డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాగ్రహానికి జడిసి దేశం విడిచి పారిపోయిన పదవీచ్చుత ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. ఈ సందర్భంగా రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

# ఆల్ ఇండియా లాయర్స్ క్రికెట్ టోర్నమెంట్ తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ జట్టు విజయం , మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఒవైస్





హైదరాబాద్ డిసెంబర్ 25 ;కొచ్చిన్‌లో జరిగిన 28 వ ఆల్ ఇండియా లాయర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ జట్టు విజయం సాధించింది.తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 230 (ఉన్నమ్ కృష్ణ 21, ఒవైస్ 61 బంతుల్లో 92 11 4,2 6, మనోజ్ 32 బంతుల్లో 54, 2 4,3 6, రాహుల్ తపాడియా 8 బంతుల్లో 44, 2 4,6 6) ఓడిసా 20 ఓవర్లలో 7 వికెట్లకు 173తో ఓడిపోయింది (లలిత్ 59, సిద్ధాంత్ 51, సాయిచంద్ 2/14, షాహిద్ హసన్ 2/34, రాజ్‌గోపాల్ రెడ్డి 2/29) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఒవైస్ నిలిచారు.

# పివి తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలకు దేశ ప్రగతికి వాజ్‌పేయీ తీవ్రంగా కృషి చేశారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి డిసెంబర్ 25);: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, దివంగత ప్రధాని వాజ్‌పేయీ మధ్య మంచి సాన్నిహిత్యం ఉండేదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలో వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలను ప్రారంభించిన దివంగత ప్రధాని పివి నరసింహారావు మన తెలుగు బిడ్డ అని గుర్తు చేశారు. పివి తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలకు దేశ ప్రగతికి వాజ్‌పేయీ తీవ్రంగా కృషి చేశారన్నారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించారని, భారత్‌ను అణ్వాయుధ శక్తిగా నిలబెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు ముందుకొచ్చి 33 వేల ఎకరాలు ఎపి రాజధాని అమరావతికి ఇచ్చారని, రైతులు భూములు ఇచ్చేందుకు ఇవాళ అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

# కర్నాటకలో ఘోర ప్రమాదంబస్సును లారీ ఢీ కొట్టడంతో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనం



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 25 కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహల్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సను లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. 48వ జాతీయ రహదారిపై బెంగళూరు వెళ్తున్న లారీ డివైడర్‌ను ఢీకోని అవతలివైపు ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సును ఢీకోట్టింది. డీజిల్ ట్యాంక్ లీకవడంతో బస్సుకు వెంటనే మంటలంటుకున్నాయి. చూస్తుండగానే బస్సు మంటల్లో కాలిపోయింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ఒడిశా - చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

## మృతుల్లో మావోయిస్టు కీలక నేత గణేశ్ ఉయికే..!




చత్తీస్‌గఢ్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఒడిశా - చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గురువారం ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్ లో మరణించిన ఐదుగురు నక్సలైట్‌లలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికే మరణించారు. ఈ విషయాన్ని ఒడిశా పోలీసులు స్పష్టంచేశారు. గణేశ్ ఉయికే గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేశారు. వివిధ దాల్లో పనిచేసిన ఆయన.. మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు. ఆయన తలపై రూ.1.1 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు.ఒడిశా రాష్ట్రంలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోగల కంధమాల్ జిల్లా బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో ఇవాళ ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించగా.. వారిలో కీలక నేత గణేశ్ ఉయికే కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారం మేరకు కోటగడ్‌లో స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ గాలింపు చర్యలు చేపట్టిందని పోలీసులు తెలిపారు. మొత్తం 23 టీమ్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని, అందులో 20 స్పెషల్ ఆపరేషన్ టీమ్స్, రెండు సీఆర్‌పీఎఫ్ టీమ్స్, ఒక బీఎస్ఎఫ్ టీమ్ ఉన్నాయని చెప్పారు.ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగా ఎదురుపడిన మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిగాయని భద్రతా బలగాలు వెల్లడించాయి. కాల్పుల్లో మొత్తం ఐదుగురు మావోయిస్టులు మృతిచెందగా.. వారిలో గణేశ్ ఉయికే తోపాటు రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు బారి అలియాస్ రాకేష్, మరో మావోయిస్ట్ అమృత్‌గా గుర్తించారు. మిగతా ఇద్దరిని గుర్తించాల్సి ఉందన్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టుల నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గణేశ్ ఉయికే తలపై రూ.1.1 కోట్ల రివార్డు ఉండగా.. బారి తలపై రూ.22 లక్షలు, అమృత్ తలపై రూ.1.65 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. గణేశ్ ఉయికే నల్లగొండ జిల్లా పుల్లెంలకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

# పాతపట్నం వైసీపీలో రగడ..రగడ

శ్రీకాకుళం, డిసెంబర్ 25, ఉత్తరాంధ్రాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి  కొన్ని నియోజకవర్గాలు కంచుకోటలుగా పేరున్నాయి. కానీ 2024 ఎన్నికలు ఆ అంచనాలను పూర్తిగా తలకిందులు చేశాయి. మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉత్తరాంధ్రలో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కాయి. అవి కూడా ఏజెన్సీ ప్రాంతాలకు పరిమితమయ్యాయి. దీంతో మైదాన ప్రాంతాల్లో, ముఖ్యంగా కీలక జిల్లాల్లో ఆ పార్టీ ఉనికి దాదాపుగా కనుమరుగైంది. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం  నియోజకవర్గం పరిస్థితి ఇప్పుడు ప్రత్యేక చర్చకు వచ్చింది.పాతపట్నం వైసీపీకి ఒకప్పుడు బలమైన సీటుగా ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో అక్కడ వరుసగా పార్టీ విజయం సాధించింది. 2024లో ఓటమి ఎదురైనా ఓట్ల శాతం మాత్రం గణనీయంగా వచ్చింది. దానికి ప్రధాన కారణంగా దివంగత మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం కుటుంబానికి ఉన్న బలమైన పట్టు అని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఎన్నికల తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉంది అన్నది ఆసక్తికరంగా మారింది.వైసీపీలో అంతర్గత వర్గపోరు పాతపట్నంలో పెద్ద సమస్యగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి  అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లలేకపోయారని, 2019 నుంచి 2024 మధ్య కాలంలో పలుమార్లు ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వానికి తెలియజేశారని అంటున్నారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని, చివరకు అదే ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపిందని విశ్లేషిస్తున్నారు. హీరమండలం  నుంచి ఆమె కుమారుడు జెడ్పీటీసీగా పోటీ చేసినప్పుడు కూడా వర్గపోరే ఓటమికి కారణమైందన్న అభిప్రాయం ఉంది. ఈ పరిణామాలతో నియోజకవర్గ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి.అదే సమయంలో 2024లో తెలుగుదేశం పార్టీ  అక్కడ భారీ విజయం సాధించింది. దాదాపు పదిహేనేళ్ల తర్వాత వచ్చిన ఈ గెలుపు ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కూటమి పార్టీలన్నీ ఐక్యంగా పనిచేయడం, కొత్త అభ్యర్థిగా స్థానికంగా ప్రభావం ఉన్న మామిడి గోవిందరావు ను ముందుకు తీసుకురావడం కలిసి వచ్చాయి. గతంలో టీడీపీకి కీలకంగా ఉన్న కలమట కుటుంబాన్ని పక్కన పెట్టినా ఫలితం మాత్రం అనుకూలంగా మారింది. ప్రస్తుతం గోవిందరావు ఎమ్మెల్యేగా తన పట్టును బలపరుచుకుంటూ ప్రజల్లో చురుగ్గా తిరుగుతున్నారుఇక ఆయన ప్రారంభించిన ఆపరేషన్ ఆకర్ష్ రాజకీయంగా వైసీపీకి పెద్ద దెబ్బగా మారింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి  పుట్టినరోజు సమయంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరడం సంచలనం సృష్టించింది. మరోవైపు జనసేన పార్టీ  కూడా ఈ సీటుపై ఆశలు వదులుకోవడం లేదు. వచ్చే ఎన్నికల్లో పాతపట్నాన్ని కోరాలని చూస్తూ ఒక మహిళా నాయకురాలు గట్టిగా కదులుతున్నారు. ఆమె భర్తకు నామినేటెడ్ పదవి రావడంతో, ఆయన ప్రభావంతో కొంతమంది వైసీపీ నేతలు జనసేన వైపు మొగ్గు చూపుతున్నారని ప్రచారం సాగుతోందిఈ రెండు వైపుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడితో వైసీపీ ఎలా నిలబడుతుందన్నది ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో పార్టీ అధినాయకత్వం రెడ్డి శాంతిని పిలిపించి నియోజకవర్గాన్ని బలోపేతం చేయాలని సూచించినట్టు సమాచారం. పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్న హైకమాండ్ రానున్న ఎన్నికల నాటికి ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నది ఆసక్తిగా మారింది. మొత్తానికి పాతపట్నం రాజకీయాలు ఇప్పుడు కొత్త మలుపు తిరుగుతున్నాయనే మాట వినిపిస్తోంది.

# రంగా నాడుకు సిద్ధం..

విశాఖపట్టణం, డిసెంబర్ 25, సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కాపు సమాజంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన ఒక చారిత్రక ఘట్టం జరిగింది. కాపునాడు పేరుతో తొలి భారీ సభను వంగవీటి మోహన రంగారావు  నిర్వహించారు. ఆ సమయంలో ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ  ఎమ్మెల్యేగా ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు, గౌరవం కావాలన్న ఆకాంక్షకు ఆ సభ ప్రతీకగా నిలిచింది. ఆ ఒక్క సభతోనే రంగా పేరు రాష్ట్ర రాజకీయాల్లో మార్మోగింది. విజయవాడ  పరిధిలోనే పరిమితమయ్యే నేతగా కాకుండా, ఆంధ్రప్రదేశ్  రాజకీయాల్లో కీలక కేంద్రంగా ఆయన ఎదిగారు.రంగా రాజకీయ ప్రస్థానం సామాజిక ఉద్యమాలతో ముడిపడి సాగింది. పేదలు, బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చిపెట్టాయి. అయితే 1988 డిసెంబర్ 26న విజయవాడలోనే ఆయన హత్యకు గురికావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఆ తర్వాత కూడా కాపునాడు వేదికపై అనేక మంది నాయకులు ముందుకు వచ్చి, సమాజంలో చైతన్యం కొనసాగించే ప్రయత్నాలు చేశారు.ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నం వేదికగా 'రంగా నాడు' పేరిట ఒక భారీ సభ నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రంగా వర్ధంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ఆయన అభిమానులు, అనుచరులు కలిసి నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రముఖులను ఆహ్వానిస్తూ, విశాఖ బీచ్  వద్ద లక్ష మందికిపైగా ప్రజలతో సభ నిర్వహించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఈ ప్రకటనతోనే విశాఖ జిల్లా తో పాటు కోస్తా ప్రాంతం  అంతటా ఆసక్తి నెలకొంది.ఈ సభలో ఏ అంశాలు ప్రస్తావిస్తారు, ఎలాంటి తీర్మానాలు తీసుకుంటారు అన్నదానిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. రంగా తన జీవితమంతా సామాజిక న్యాయం కోసం అంకితం చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అభిమానులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం జూలై 4న ఆయన జయంతి రోజున, అలాగే డిసెంబర్ 26న వర్ధంతి రోజున విగ్రహావిష్కరణలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా మారింది. కానీ ఈసారి విశాఖలో లక్షలాది మందితో సభ నిర్వహించాలనే ఆలోచన రాజకీయంగా, సామాజికంగా కూడా ఉత్కంఠను పెంచుతోంది. సాగర ఘోషలా సాగే ఈ రంగా నాడు సభ ఎటువంటి రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు  అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్నారు. రాజ్యాధికారం తమకు దక్కాలన్న కోరిక దశాబ్దాలుగా నెరవేరకపోవడం వల్ల కొంత అసంతృప్తి ఉంది.

అదే సమయంలో రంగా వంటి నేతల ఆశయాలను యువతకు చేరవేయాలన్న బాధ్యత కూడా ఉందనే భావన కనిపిస్తోంది. మరి విశాఖ వేదికగా జరిగే ఈ సభ ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో, ఏ దిశగా చర్చను మళ్లిస్తుందో అన్నది చూడాల్సిందే. అయితే ప్రస్తుతం మాత్రం రంగా నాడుపై అందరి చూపూ కేంద్రీకృతమై ఉందన్నది వాస్తవం.

# ఏపీలో 70 అన్న క్యాంటీన్లు

విజయవాడ, డిసెంబర్ 25, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు శుభవార్త అందించింది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాబోతున్నాయి. మొత్తం 70 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి.. జనవరి 13 నుంచి 15 మధ్య ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు విజయవంతం అయ్యాయి.. ప్రజల నుంచి ఆదరణ వస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కొత్తగా మొత్తం 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. ప్రస్తుతం పట్టణాల్లో 205 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి.. వీటిలో రోజుకు మూడు పూటలా కలిపి 2 లక్షల మందికి పైగా ప్రజలు తక్కువ ధరకే భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. ఒక్కో పూటకు కేవలం రూ.5కే రుచికరమైన ఫుడ్ అందిస్తున్నారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన 205 అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇప్పటివరకు 7.20 కోట్ల మందికి పైగా ప్రజలు ఈ క్యాంటీన్లలో భోజనం చేశారు. ఇందులో మధ్యాహ్న భోజనం చేసిన వారి సంఖ్య 3.16 కోట్లు. ఉదయం అల్పాహారం 2.62 కోట్ల మంది, రాత్రి భోజనం 1.42 కోట్ల మంది తీసుకున్నారు. ఈ క్యాంటీన్లలో విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లోని క్యాంటీన్లలో రద్దీ ఎక్కువగా ఉంటోంది. పేదల ఆకలి తీర్చడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యం. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి. ఇప్పుడు గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు.జిల్లాల వారీగా చూస్తే.. చిత్తూరు 7, గుంటూరు 5, శ్రీకాకుళం జిల్లా 5, తూర్పుగోదావరి 4, ఏలూరు 4, ప్రకాశం 4, కర్నూలు 4, విజయనగరం 3, అనంతపు?రం 3, అల్లూరి సీతారామరాజు 3, అనకాపల్లి 3, బీఆర్ అంబేద్కర్ కోనసీమ 3, పశ్చిమ గోదావరి 3, కృష్ణా 3, నెల్లూరు 3, అన్నమయ్య 3, కాకినాడ 2, తిరుపతి 2, పార్వతీపురం మన్యం 1, పల్నాడు 1, ఎన్టీఆర్ 1, శ్రీసత్యసాయి 1, నంద్యాల 1, కడప 1 క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నారు

# నేడు స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ ఉద్దం సింగ్ జయంతి

)బహూశా సర్దార్ ఉద్దం సింగ్ గురించి చాలా అందికి తెలిసి ఉండదు. ఉద్దం సింగ్ ను షహీద్-ఎ-అజం అంటారు అంటే వీరులలో అగ్రుజుడు అని అర్థం. ఉద్దమ్ సింగ్ పంజాబ్ లోని సంగ్రూర్ జిల్లా లోని సునం తెహసీల్ కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబరు 26, 1899లో జన్మించారు. 1919లొ తన కళ్లముందే పంజాబ్ లేఫ్టనేంట్ గవర్నర్ మైఖేల్ ఫ్రాన్సిస్ ఓ డయ్యర్ ను జలియన్ వాలాబాగ్ లొ 1200 మందిని పిట్టలను కాల్చినట్టు కాల్చడం చూసి చలించిపొయారు. ఇంత మంది రక్తం కళ్లచూసిన డయ్యర్ ను చంపకపొతే నేను భారతీయుడనే కాదు అని అక్కడి శవాలపై శపథం చేశారు. ముందుగా ఉద్దం సింగ్, భగత్ సింగ్ పని చేస్తున్న గద్దర్ పార్టీ లొ చేరారు. అక్కడే షూటింగ్ చేయడం, గూఢచర్యం చేయడం నేర్చుకున్నారు. 1935 లొ బ్రీటీష్ వారు కన్నుగప్పి కాశ్మీరు చేరుకుని అక్కడి నుండి జర్మనీ వెళ్ళారు. అక్కడి నుండి కూలివాడిగా లండన్ చేరుకుని జనరల్ డయ్యర్ పై గూఢచర్యం  చేయడం మొదలు పెట్టారు. లండన్ లొ అనేక రొజులు తిండిలేక నీళ్ళు తాగి బతికేవాడు. 1940 లొ జనరల్ డయ్యర్ ఈస్టు ఇండియా కపెనీ సమావేశం కు వెళ్తున్నాడన్ని తెలుసుకుని ముందుగా అక్కడికి చేరుకున్నారు. కాసేపటికి డయ్యర్ రావడంతొ మెరుపువేగంతొ అతనిముందు ప్రత్యక్షమై నా భారతీయుల ప్రాణాలకు నీకు ఇదే శిక్షరా కుక్క అంటూ కుక్కను కాల్చినట్టు కాల్చి చంపాడు. తరువాత 17 రొజులకు 1940 జూలై 31న పెంటన్‌విల్ల్ కారాగారములో ఉద్దం సింగు ను 40 ఏళ్ల వయసులో  బ్రీటిష్ ప్రభుత్వం ఉరితీసింది. తిండి లేకపొయినా పగతొ బ్రతికేయవచ్చు అని మన సినిమాలలొ ఉపయొగించే డైలాగు ఈయన చెప్పినవే.

# పవన్ మార్క్ పాలిట్రిక్స్...



కాకినాడ, డిసెంబర్ 25, జనసేనఅధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల మళ్లీ రాజకీయంగా పెద్ద శబ్దమే చేస్తున్నారు. గోదావరి జిల్లాల ప్రాంతంలో నిర్వహించిన సభలో ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు ఏపీ రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా చర్చకు దారితీశాయి. ప్రత్యర్థులపై తీవ్రమైన పదజాలంతో మాట్లాడిన పవన్, తన ఆవేశాన్ని వేదిక మీదే స్పష్టంగా చూపించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో, అధికారుల సమక్షంలోనూ ఆయన ఘాటైన భాషను ఉపయోగించడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది.అక్కడితో ఆగకుండా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మరోసారి ఆయన అదే తీరులో స్పందించారు. వైసీపీకి భవిష్యత్తులో అధికారం దక్కకుండా చేస్తామని, ఆ పార్టీని రాజకీయ పార్టీగా కూడా గుర్తించబోమని ప్రకటించారు. తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పవని, చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు ప్రజల్లోకి వెళ్లిన విధానం వేరుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎందుకంటే పవన్ ప్రస్తుతం అధికారంలో ఉన్న కీలక నాయకుడు. ప్రజలు ఇచ్చిన అధికారంతో చట్ట ప్రకారం చర్యలు తీసుకునే స్థితిలో ఉన్నారని, అలా ఉండి కూడా హెచ్చరికల స్థాయిలో మాట్లాడటం ఎందుకన్న ప్రశ్నలు మొదలయ్యాయి.సాధారణంగా విపక్షంలో ఉన్న పార్టీలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయి, విమర్శలు చేస్తాయి. అది రాజకీయంగా సహజమే. ప్రస్తుతం ఆ స్థానంలో వైసీపీ ఉంది. వారు ప్రభుత్వం తప్పు చేసినా చేయకపోయినా ప్రశ్నలు లేవనెత్తుతారు. అప్పుడు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. ప్రజల దృష్టి ఎప్పుడూ పాలకులపైనే ఉంటుందన్న విషయం నాయకులు గుర్తుంచుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలో ఉన్నవారు ఆవేశం చూపిస్తే, అదే ప్రజల్లో చర్చగా మారుతుంది. సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని పలువురు చెబుతున్నారు.అయితే పవన్ ఈ రీతిలో మాట్లాడటానికి వెనుక వ్యూహం ఉందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. గత కొంతకాలంగా పార్టీ క్యాడర్‌పై ఆయన దృష్టి తక్కువగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారిని ఉత్సాహపరిచేందుకు ఈ తరహా మాటలు ఉపయోగిస్తున్నారని అంచనా వేస్తున్నారు. క్యాడర్‌కు సందేశం ఇవ్వాలంటే పార్టీ సమావేశాల్లో మాట్లాడటం సరైనదని, ప్రభుత్వ కార్యక్రమాల్లో మాత్రం భాష హుందాగా ఉండాలని అభిప్రాయం వినిపిస్తోంది. ఇదే సమయంలో గతాన్ని గుర్తు చేసే వారు కూడా ఉన్నారు. 2019 ఎన్నికల సమయంలో అధికారంలోకి రానివ్వనని చెప్పినా పరిస్థితి భిన్నంగా మారిందని వారు గుర్తు చేస్తున్నారు. అందుకే రాజకీయంగా శపథాలు, సవాళ్లకన్నా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే పనులు చేయడం నాయకులకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. పవన్ నుంచి ప్రజలు కూడా అదే ఆశిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

పవన్ మార్క్ పరిపాలనలో ఫలితాలు సాధించడమే కాకుండా, రాజకీయ వ్యూహాలలోనూ పవన్ కళ్యాణ్ తనదైన శైలిని చూపించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ , భారతీయ జనతా పార్టీ ( మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, మూడు పార్టీల కలయిక అవసరమని ముందుగానే స్పష్టంగా చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు ముగింపు పలకాలంటే ఐక్యతే మార్గమని ఆయన రాజకీయంగా ధైర్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారి  అరెస్టు సమయంలో బహిరంగంగా సంఘీభావం ప్రకటించి, రాజకీయంగా స్పష్టమైన వైఖరిని వెల్లడించడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అదే సమయంలో బీజేపీని కూటమిలోకి తీసుకురావడంలో, టీడీపీని ఎన్డీఏలో భాగం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఫలితంగా రాష్ట్రంలో కూటమి విజయం సాధించగా, జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ గారి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడంలో కూడా ఆంధ్రప్రదేశ్ పాత్ర ఉందనే అభిప్రాయం బలపడింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదాతో పాటు కీలక శాఖలు దక్కాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలే తనకు కావాలన్న ఆయన కోరిక మేరకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల బాధ్యతలు ఆయనకు అప్పగించారు. ఈ శాఖలలో ఆయనకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర నిధులను సమర్థంగా వినియోగిస్తూ, గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన దిశను నిర్ణయించారు. "పల్లె పండుగ" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, పచ్చదనం వంటి మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా జరిగిన ఈ అభివృద్ధి పనుల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిచింది.ఈ విజయం పూర్తిగా పవన్ కళ్యాణ్ గారి పనితనం, నిర్ణయశక్తి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత వల్లే సాధ్యమైందని చెప్పవచ్చు. రాజకీయాల్లో మాటలకే పరిమితం కాకుండా, పనితో ఫలితాలు చూపిస్తున్న నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాష్ట్రానికే కాదు, దేశానికీ గుర్తింపుగా మారుతున్నారు.


# పీవీ సునీల్ కుమార్ పై వేటు...

గుంటూరు, డిసెంబర్ 25, ఆంధ్రప్రదేశ్ రాజకీయ క్షేత్రంలో ప్రస్తుతం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. ఈ పోరు కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవగా కాకుండా.. చట్టం, సర్వీస్ నిబంధనలు, రాజకీయ వ్యవస్థల మధ్య ఘర్షణగా మారుతోంది. గత కొన్నాళ్లుగా వీరి మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం, సీబీఐ ఎఫ్ఐఆర్ నేపథ్యంలో తారాస్థాయికి చేరింది.బ్యాంకుల కన్సార్టియంను మోసం చేశారనే ఆరోపణలపై రఘురామ కృష్ణరాజుపై సీబీఐ తాజాగా కేసు నమోదు చేయడం ఈ వివాదాన్ని మలుపు తిప్పింది. దీనిని అస్త్రంగా చేసుకున్న పీవీ సునీల్ కుమార్, సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలకు దిగారు. ఒక రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై ఆర్థిక నేరారోపణలు రావడం నైతికంగా తప్పని, ఆయన తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఒక అడుగు ముందుకు వేసి, రఘురామకు యావజ్జీవ శిక్ష తప్పదని, అవసరమైతే తాను కూడా ఆ కేసులో ఇంప్లీడ్ అవుతానని వీడియో సందేశం విడుదల చేయడం సంచలనం రేకెత్తించింది.ఈ వివాదంలో ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న.. "సస్పెన్షన్‌లో ఉన్న ఒక ఐపీఎస్ అధికారి రాజకీయ విమర్శలు చేయవచ్చా?" అనేది. 1968 ప్రకారం, సర్వీసులో ఉన్న అధికారి సస్పెన్షన్‌లో ఉన్నా సరే ప్రభుత్వంపై గానీ, రాజకీయ నేతలపై గానీ బహిరంగంగా విమర్శలు చేయకూడదు. నియమం 7 ప్రకారం ఏ అధికారి కూడా ప్రభుత్వం లేదా వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రకటనలు చేయకూడదు. సివిల్ సర్వెంట్స్ రాజకీయాలకు అతీతంగా ఉండాలి. కానీ, సునీల్ కుమార్ నేరుగా డిప్యూటీ స్పీకర్‌ను ఉద్దేశించి జైలుకు వెళ్లడం ఖాయం, యావజ్జీవ కారాగార శిక్ష పడుతుంది.. అని వ్యాఖ్యానించడం సర్వీస్ రూల్స్‌ను ఉల్లంఘించడమేనని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.తనపై వ్యక్తిగత దాడికి దిగడమే కాకుండా, న్యాయస్థానంలో ఉన్న కేసులను ప్రభావితం చేసేలా సునీల్ కుమార్ మాట్లాడుతున్నారని రఘురామ కృష్ణరాజు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఫిర్యాదు చేశారు. సునీల్ కుమార్‌ను కేవలం సస్పెన్షన్‌తో వదిలేయకుండా, సర్వీస్ నుంచి పూర్తిగా డిస్మిస్  చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక ఐపీఎస్ అధికారి ఇలా వీధి రౌడీలా మాట్లాడటం వ్యవస్థలకే ప్రమాదకరమని ఆ లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకునే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పుడు ప్రభుత్వం కొన్ని రూల్స్ ఫాలో అవుతుంది. మొదట నిబంధనల ఉల్లంఘనపై షోకాజ్ నోటీస్ ఇచ్చి వివరణ కోరుతుంది. ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉన్న సునీల్ కుమార్‌పై కొత్త అభియోగాలతో సస్పెన్షన్ కాలాన్ని పొడిగించే అవకాశం ఉంటుంది. ఐపీఎస్ అధికారులు కేంద్ర హోంశాఖ పరిధిలోకి వస్తారు కాబట్టి, విచారణ నివేదికను ఢిల్లీకి పంపడం. ఒకవేళ నేరం రుజువైతే ఆయన సర్వీస్ నుంచి తొలగించబడే  ప్రమాదం ఉంది.రఘురామ కృష్ణరాజుపై ఉన్న సీబీఐ కేసు చట్టపరంగా నడుస్తుంది. కానీ, ఒక ఐపీఎస్ అధికారి ఆ తీర్పును ముందే ప్రకటించడం, రాజకీయ విమర్శలు చేయడం ఖచ్చితంగా చర్చనీయాంశమే. ఈ పరిణామాలు పీవీ సునీల్ కుమార్ కెరీర్‌ను ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తున్నాయి. డీజీపీ తీసుకోబోయే నిర్ణయం భవిష్యత్తులో

## ఫెద్దిరెడ్డికి బౌండరీస్...

తిరుపతి, డిసెంబర్ 25, అధికారంలో ఉన్నప్పుడు అన్నీ కలిసి వస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నేతల బలాలు తెలుస్తాయి. ఇప్పుడు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిస్థితి అదే. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆయన రాయలసీమకు ముఖ్యమంత్రిగా వ్యవహరించేవారు. రాయలసీమ పరిధిలోని నాలుగు జిల్లాలు ఆయన కంట్రోల్లో ఉండేవి. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీనియర్ కావడం.. ఆయన కుమారుడు మిథున్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడు కావడంతో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించారు రామచంద్రారెడ్డి. చంద్రబాబుకు సమకాలీకుడు కావడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తన చెంత ఉంచుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. 2014లో రాయలసీమలో వైసీపీ హవా నడిచింది. 2019లో క్లీన్ స్వీప్ చేసింది. అంతవరకు ఓకే కానీ.. 2024 ఎన్నికల్లో అదే రాయలసీమలో ఏడు స్థానాలకు పడిపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. దీంతో అదంతా హవా తప్ప పెద్దిరెడ్డి లాంటి సీనియర్ల ప్రమేయం లేదన్న నిర్ధారణకు వస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.సొంత జిల్లా చిత్తూరులోపెద్దిరెడ్డి కంట్రోల్లో ఉండేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడ భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్కే రోజా లాంటి నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. పెద్దిరెడ్డి పెద్దరికాన్ని అయిష్టంగానే గౌరవించేవారు. దానికి కారణం జగన్మోహన్ రెడ్డితో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం. అయితే ఇప్పుడు మాత్రం సీన్ మారింది. ముఖ్యంగా నగిరి నియోజకవర్గ విషయంలో రోజా పట్టు బిగిస్తున్నారు. తన నియోజకవర్గంలో పెద్దిరెడ్డి మనుషుల పెత్తనాన్ని సహించుకోలేకపోయారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయేది. కానీ ఇప్పుడు మాత్రం పెద్దిరెడ్డి ప్రమేయాన్ని ఎంత మాత్రం సహించడం లేదు. పెద్దిరెడ్డి మనుషులను పార్టీ నుంచి బయటకు పంపుతారా? లేకుంటే తానే వెళ్లిపోమంటారా అంటూ రోజా గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం నడుస్తోంది.ప్రస్తుతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి  ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి జగన్ వద్ద ప్రాధాన్యత లభిస్తున్నట్లు సమాచారం. చెవిరెడ్డి అరెస్టు జరిగిన తర్వాత ఏ నేతకు లేనంత ప్రాధాన్యత ఆయనకు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే-నేడు ఆయన జయంతి




నిరు పేదలు, అన్నార్తుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి బాబా ఆమ్టే.. అతని అసలు పేరు మురలీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు.డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురలీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు.కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది.బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి. డిసెంబర్ 26, 2018న, సెర్చ్ ఇంజన్ గూగుల్ అతని 104వ పుట్టినరోజు సందర్భంగా, గూగుల్ డూడుల్‌తో అతనిని స్మరించుకుంది. ఆయన ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఆమ్టే కుమారుడు ప్రకాశ్ ఆమ్టే తండ్రి సేవలను కొనసాగిస్తున్నారు. ఆయన బాటలోనే నడిచి తండ్రికి తగ్గ తనయుడిగానే గుర్తింపు తెచ్చుకున్నారు.

# లిక్కర్ అమ్మకాలు అర్ధరాత్రి వరకు ఓ పెన్

హైదరాబాద్, డిసెంబర్ 25, న్యూ ఇయర్ వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం విక్రయదారులు, వినియోగదారులకు ఊరటనిచ్చేలా?.డిసెంబర్ 31వ తేదీన మద్యం విక్రయాల వేళలను పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక జీవోను జారీ చేసింది.ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల ప్రకారం?. రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులు డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి 12:00 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఇక బార్లు, క్లబ్బులు , టూరిజం ప్రాంతాల్లోని హోటళ్లు, అలాగే ప్రత్యేకంగా అనుమతి పొందిన ఈవెంట్ నిర్వాహకులకు రాత్రి ఒంటి గంట వరకు పని చేయడానికి అనుమతి ఉంటుంది.మరోవైపు న్యూ ఇయర్ వేళ హద్దుదాటి ప్రవర్తించే వారిపై పోలీస్ శాఖ నిఘా పెట్టనుంది. డిసెంబర్ 27వ తేదీ నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కూడా ప్రత్యేక తనిఖీలు , డ్రైవ్స్ చేపట్టనుంది. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా వచ్చే మద్యం , నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఎక్కడికక్కడ సోదాలు చేపట్టనుంది. ముఖ్యంగా డిసెంబర్ 30 , 31 తేదీలలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. సిటీలోనే కాకుండా? చెక్ పోస్టుల వద్ద కూడా నిఘా పెంచనుంది.ఇక నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపే వారిపై బుధవారం నుంచి న్యూ ఇయర్ రోజు వరకు నగరవ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నగర సీపీ సజ్జనార్ వివరాలను వెల్లడించారుక్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. హాట్ స్పాట్లు, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించాలని, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.డిసెంబరు 31 రాత్రి నగరవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని సీపీ తెలిపారు. ఇందుకోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నామన్నారు. కొత్త సంవత్సరం జోష్‌లో మోతాదు మించి తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే వాహన సీజ్‌తో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

# మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా హైదరాబాద్

హైదరాబాద్, డిసెంబర్ 25, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనాపరమైన సంస్కరణలకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. డివిజన్ల పునర్విభజన ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకోవడంతో.. క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జోన్లు, సర్కిళ్ల సంఖ్యను భారీగా పెంచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నిర్ణయించారు. ఈ ప్రతిపాదిత ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడమే తరువాయి.. వారం రోజుల్లో కొత్త సర్కిళ్లు, జోన్ల హద్దులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.గతంలో 650 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జీహెచ్ఎంసీ.. ఇటీవల 27 శివారు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల విలీనంతో ఏకంగా 2,053 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ప్రస్తుతం ఆరు జోన్లు, 30 సర్కిళ్ల ద్వారా సాగుతున్న పరిపాలన ఇంత భారీ విస్తీర్ణానికి సరిపోవడం లేదని అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం నుంచి పెద్దఅంబర్‌పేట్ వంటి సుదూర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, రహదారుల పనులను పర్యవేక్షించడం జోనల్ కమిషనర్లకు సవాలుగా మారింది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రస్తుతమున్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి పెంచాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రతి జోన్ పరిధిలో సగటున ఐదు సర్కిళ్లు ఉండి, పర్యవేక్షణ మరింత సులభతరం కానుంది.వచ్చే ఏడాది జనవరి నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం కానుంది. ఒకసారి జనగణన మొదలైతే, తదుపరి రెండేళ్ల వరకు డివిజన్ల మార్పులు లేదా పునర్విభజన చేపట్టడం సాధ్యపడదు. ఈ సాంకేతిక ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం అత్యంత వేగంగా శివారు ప్రాంతాల విలీనాన్ని పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియను కొలిక్కి తెచ్చింది. ఈ వ్యవస్థీకరణ కేవలం సౌలభ్యం కోసం మాత్రమే కాకుండా.. భవిష్యత్తులో జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర మహానగరపాలక సంస్థలుగా విభజించాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక వ్యూహానికి పునాదిగా కనిపిస్తోంది.ప్రభుత్వ ప్రాథమిక ఆలోచన ప్రకారం.. మూసీ నదిని సరిహద్దుగా తీసుకుని నగర విభజన జరగనుంది. మూసీకి దక్షిణాన ఉన్న ప్రాంతాలన్నింటినీ కలిపి ఒక కార్పొరేషన్‌గా దీనికి 'జీహెచ్ఎంసీ' పేరునే కొనసాగించే అవకాశం ఉంది. ఉత్తరాన ఉన్న ప్రాంతాలను సికింద్రాబాద్, సైబరాబాద్ పేరుతో మరో రెండు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే దిశగా కసరత్తు సాగుతోంది. ఈ చారిత్రాత్మక మార్పు ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించడం, ట్రాఫిక్, వ్యర్థాల నిర్వహణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ఈ పునర్ వ్యవస్థీకరణ పూర్తయితే.. హైదరాబాద్ మహానగరం పాలనాపరంగా సరికొత్త రూపురేఖలను సంతరించుకోనుంది.

## మరో బస్సు ప్రమాదం
## ప్రయాణికులు క్షేమం

హైదరాబాద్ టు గోవా వెళ్తున్న ఎస్ ఆర్ కే ట్రావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చేలరేగాయి. 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుంచి ఎస్ ఆర్ కే ట్రావెల్స్ బస్సు బయలుదేరింది. కర్ణాటక హోస్పేట వద్దకు చేరగానే బస్సు వెనుక భాగంలో మంటలు రేగాయి. ప్రయాణికులు మంటలను గుర్తించి డ్రైవర్ను అప్రమత్తం చేసారు. బస్సులో మంటలను అదుపుచేసే ఎక్స్టింగ్విషర్లు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వాటర్ కాన్ లతో మంటలను అదుపుచేసారు. సమయానికి ప్రయాణికులు గుర్తించడంతో పెను ప్రమాదం తప్పింది. గురువారం తెల్లవారుజాము 5 గంటలకు  ఘటన జరిగింది.

# జగన్ ఫ్యామిలీతో మేనల్లుడు

కడప, డిసెంబర్ 25, వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి క్రిస్మస్ ప్రత్యేకం. దశాబ్దాలుగా ఆ కుటుంబం క్రిస్టియానిటీని అనుసరిస్తూ వస్తోంది. అయితే ఎంత దూరంలో ఉన్న క్రిస్మస్ పర్వదినాల నాడు పులివెందుల రావడం ఆనవాయితీగా ఉంది. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఇది కాస్త ఎక్కువైంది. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో కుటుంబమంతా ఒకచోట కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటూ వస్తోంది. 2019 ఎన్నికల వరకు అంతా కలిసి ఉంది ఆ కుటుంబం. కానీ తదనంతర పరిణామాలతోనే ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు మారిపోయారు. వివేకానంద రెడ్డి హత్య కేసు, ఆపై సోదరుడితో షర్మిల విభేదించడం వంటి కారణాలతో ఆ కుటుంబంలో చీలిక స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు రాజకీయంగా జగన్మోహన్ రెడ్డితో షర్మిల విభేదించడంతో ఆ రెండు కుటుంబాలు కలిసే అవకాశం లేకుండా పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఇటీవల జగన్మోహన్ రెడ్డి జన్మదినం నాడు శుభాకాంక్షలు తెలిపారు షర్మిల. థాంక్యూ షర్మిలమ్మ అంటూ జగన్మోహన్ రెడ్డి సైతం స్పందించారు.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో ఉన్నారు. అక్కడే క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కుటుంబమంతా ఒకే ఫ్రేమ్ లోకి వచ్చింది. జగన్మోహన్ రెడ్డి, భార్య భారతి, తల్లి విజయమ్మ తో పాటు ఇతర కుటుంబ సభ్యులంతా ఒకే చోట క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నట్లు తెలుస్తోంది. కానీ జగన్ సోదరి షర్మిల మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రెండు రోజుల కిందట సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన సమయంలో వారి మధ్య గొడవలు సద్దుమణిగాయని అంత భావించారు. కానీ ఇంతలోనే ఆ కుటుంబం అంతా ఒకచోట చేరింది. షర్మిల కనిపించలేదు కానీ.. ఆమె కుమారుడు మాత్రం భారతీ రెడ్డి పక్కనే కూర్చుంటూ ఫోటోకు ఫోజులిచ్చారు. దీంతో తెరవెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి.జగన్మోహన్ రెడ్డితో షర్మిల ను కలిపేందుకు కుటుంబ పెద్దలతో పాటు శ్రేయోభిలాషులు రంగంలోకి దిగినట్లు ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో షర్మిల కుమారుడు కుటుంబంతో ఫోటోలకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొద్ది రోజుల కిందట షర్మిల కుమారుడు వివాహ వేడుకలు జరిగాయి. అయితే ఆ వేడుకలకు జగన్ హాజరు కాలేదు. అంతకుముందు నిశ్చితార్థ వేడుకలకు మాత్రం జగన్ దంపతులు హాజరయ్యారు. మేనల్లుడికి శు భాకాంక్షలు తెలిపారు. అప్పట్లో కూడా జగన్మోహన్ రెడ్డితో ఫోటోలు దిగేందుకు షర్మిల అయిష్టత చూపినట్లు సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే ఈ మధ్యన ఇద్దరికీ పొలిటికల్ డ్యామేజ్ జరగడంతో సంధి కుదిర్చినట్లు ప్రచారం నడిచింది. ఇటువంటి సమయంలోనే జగన్ ఫ్యామిలీతో షర్మిల కుమారుడు కనిపించడం కొత్త చర్చకు దారితీస్తోంది. మున్ముందు ఆ కుటుంబ పరిణామాలు మారే అవకాశం ఉంది.

మరో వైపు గతంలో కూడా అనేక రాజకీయ కుటుంబాల్లో ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. కానీ జగన్?షర్మిల వ్యవహారం మాత్రం సాధారణ రాజకీయ విభేదాలను దాటి వ్యక్తిగత స్థాయికి వెళ్లిందనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. అందుకే ఈ అంశం ఎప్పటికప్పుడు చర్చకు వస్తూనే ఉంది. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగాబాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్?షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చల్లో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.

# రేవంత్ స్కెచ్ లో కేసీఆర్..



హైదరాబాద్, డిసెంబర్ 25, కృష్ణా జలాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలపై క్విక్‌గా రియాక్ట్ అయ్యారు సీఎ రేవంత్ రెడ్డి. వెంటనే చిట్ చాట్ పేరుతో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం రేవంత్..ఏకంగా కొడంగల్ వేదికగా గులాబీ బాస్‌కు బిగ్ సవాల్ చేశారు. ఈ నెల 29 నుంచి అసెంబ్లీ స్టార్ట్ అవుతుంది. నీళ్లా..నిధులా..నియమకాలా, సంక్షేమ పథకాలా..ఆప్షన్ మీదే..ఏ అంశామైనా చర్చించేందుకు రెడీ అంటూ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముఖాముఖి తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ చేస్తున్నారు. అయితే అన్ని అంశాల కంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రేవంత్ ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందట. అసెంబ్లీ వేదికగా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టి..బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా కార్నర్ చేయాలనేది రేవంత్ వ్యూహమంటున్నారు. సేమ్‌టైమ్ కేసీఆర్ సభకు వస్తే..కృష్ణా జలాల ఎపిసోడ్‌కు కూడా అక్కడే ఫుల్ స్టాప్ పెట్టాలనేది రేవంత్ స్కెచ్‌అట. సభలు పెట్టి కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లే కంటే ముందే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తూ రేవంత్ కొత్త ఎత్తుగడ వేశారన్న చర్చ జరుగుతోంది. ఒశ్రీబనీ ఖీవజీట: నేనూ హీరోయిన్‌నే.. మీది చేతగానితనం.. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే..: శివాజీపై అనసూయ మళ్లీ ఫైర్. కృష్ణాజలాల అంశంతో పొలిటికల్‌గా యాక్టీవ్ కావాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అందుకే నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో సభలకు రెడీ అవుతున్నారు. ఈ మీటింగ్‌లకు తాను స్వయంగా హజరవుతానని..ఇక నుంచి ఐయామ్ ఆన్ ది ఫీల్ అంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటా దక్కడం లేదన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు. అయితే ఇంతలోపే అసెంబ్లీ సమావేశాలు పెట్టి..కేసీఆర్ సభకు రమ్మని సవాల్ చేస్తున్నారు రేవంత్. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా? లేదా? అసలు తెలంగాణకు నీటి వివాదాలు రావడానికి కేసీఆరే కారణమంటున్న రేవంత్..పార్టీ ఆఫీసుల్లో కూర్చొని మాట్లాడటం కాదు..దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ ఛాలెంజ్ విసురుతున్నారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా లేదా అన్నది డౌటే. ఎందుకంటే ఆయన ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి ఏ చర్చలో పాల్గొన్న సందర్భాలు లేవు. తెలంగాణ భవన్‌లో లేకపోతే ఫాంహౌస్‌లో నేతలను ఉద్దేశించి మాట్లాడటమో..ప్రెస్‌మీట్ పెట్టడమో తప్ప..అసెంబ్లీ వేదికగా అపోజిషన్ లీడర్‌గా ఏ అంశాన్ని ప్రస్తావించలేదు కేసీఆర్. ఇదే అస్త్రంగా మల్చుకుని కేసీఆర్‌ను సభకు రప్పించేందుకు మరోసారి గేమ్ స్టార్ట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి ముందు నుంచి పదే పదే ప్రస్తావిస్తున్న అంశం ఒకే ఒక్కటి. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని. ఎన్ని సార్లు సవాల్ చేసినా..రేవంత్ మాటలను కేసీఆర్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. కేటీఆర్, హరీశ్‌తోనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్రశ్నలకు సమాధానం చెప్పించారు కేసీఆర్. అయితే రేవంత్ మొత్తం కేసీఆర్ లేవనెత్తిన కృష్ణా జలాల అంశంలో ఆయన చేతనే చేత సమాధానం చెప్పించాలనే ఎత్తుగడ వేస్తున్నట్లు టాక్. అసెంబ్లీ వేదికగా రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగా చర్చ జరగాలనేది సీఎం స్కెచ్ అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే టాపిక్ ఏదైనా చర్చకు రెడీ అంటూ రేవంత్ సవాల్ విసురుతున్నారని అంటున్నారు. అల్టిమేట్‌గా కేసీఆర్‌ను సభకు రప్పించాలన్నది రేవంత్ మైండ్ గేమ్ అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ సభకు వస్తే..ముందు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టే ప్లాన్ చేస్తున్నారట. కృష్ణావాటర్ విషయంలో కేసీఆర్ కేంద్రం దగ్గర ఒప్పుకున్న అంశాలను ఎక్స్‌పోజ్ చేస్తూ..తెలంగాణకు నీటి వాటాలు దక్కకుండా చేశారని వివరించాలని అనుకుంటున్నారట. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేక ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

# మంటల్లో బస్సు దగ్దం..ప్రయాణికుల సజీవ దహనం

బెంగళూరు కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టిన ఘటనలో బస్సులో న మంటలు చెలరేఆయి. ప్రయాదంలో 18 మందికి పైగా సజీవ దహనం అయ్యారు. ట్రావెల్స్ బస్సు మంటల్లో పూర్తిగా కాలి బూడిదైయింది. బెంగళూరు నుంచి గోకర్ణ కు వెళ్తుండగా హిరియూర్ లోని గోర్లట్లు వద్ద ఘటన చోటు చేసుకుంది. గుఉరువారం ఉదయం 3గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుంది. మృతులు అంతా గోకర్ణ చెందిన వారిగా గుర్తించారు. బస్సు లో 31 మంది ప్రయాణికులు వున్నారు. .

# పొలిటికల్ థ్రిల్లర్ గా దానం నాగేందర్ సీరియల్



హైదరాబాద్, డిసెంబర్ 25, తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.అయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. "నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి" అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు.దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

# మామూళ్ల మత్తులో మైనింగ్, రెవెన్యూ శాఖలు!

మహబూబ్ నగర్, డిసెంబర్ 25 రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేరుతో తన అనుచర వర్గం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మట్టి దందాకు తెర లేపుతోంది. అధికార పార్టీ మాదే మంత్రి మావాడే నంటూ పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రభుత్వ భూములు, గుట్టలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా భారీ హిటాచీలతో గోతులు తీసి టిప్పర్ల ద్వారా మట్టి సరఫరా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లు వెనకేసుకుంటున్నారు.రాత్రుళ్ళు టిప్పర్లు, పగలు ట్రాక్టర్లు రోడ్ల నిండా హంగామా చేస్తున్నాయి. అడిగిన అధికారులకు మంత్రి మావాడే అంటూ జవాబిస్తూ జాతీయ రహదారి నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో తమకు నచ్చినట్లు మట్టిని తరలిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతరులకు మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.నిబంధనల ప్రకారం మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి కానీ అధికార పార్టీ అండ దండ పుష్కలంగా ఉందంటూ కొంతమంది మండల, జిల్లా స్థాయి అధికారులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ ఖద్దరు నేతలు పగలు రాత్రి అని తేడా లేకుండా మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దగ్గర్లోని ఇతర రైతుల పంట పొలాల గుండా అక్రమంగా ప్రయాణిస్తూ ప్రశ్నించిన వారిని టిప్పర్ తో తొక్కిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తమ వెనకాల మంత్రి అండదండలు ఉన్నాయంటూ ఇతర పార్టీ లీడర్లను కూడా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ మధ్య జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పోటీ చేసి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి గోరంగా పరాజయం పాలైనట్లు అందుకు ప్రధాన కారణం అక్రమ మట్టి తరలింపు, అహంకారం, దౌర్జన్యాలేనని బాహాటంగా చర్చించుకుంటున్నారు. అయినప్పటికీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటివారిని ప్రోత్సహిస్తున్నారా అని సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు, గుట్టలు ధ్వంసం అవుతున్న సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ శాఖ అధికారులు పోలీసు అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వెనక అవినీతి ముడుపుల మతలబు ఉందని చర్చ జరుగుతుంది.

తెలకపల్లి మండలం రామగిరి గుట్టలు, తూడుకుర్తి గ్రామంలోని ఎర్రగుట్టలు, గన్యాకుల గ్రామంలోని గుట్టలు, పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని కుమ్మరి గుట్టలు, కోడేర్ ఇతర ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన భారీ కొండలను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి మట్టి దందాకు తెర లేపారు. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఒక్కో ప్రాంతంలో గుట్టలను తవ్వుకోవడం కోసం తెర వెనక ధర నిర్ణయించి భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా ప్రాంతావాసులు తరచూ రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం కోసం రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు ఇతర ప్రైవేటు వ్యక్తుల చేత అద్దె పద్ధతిన టిప్పర్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ఒక సామాన్యుడు ట్రాక్టర్ మట్టి తీసేందుకు ప్రయత్నించినా వెంటనే వాలిపోయే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు భారీ స్థాయిలో హిటాచిలతో పెద్ద మొత్తంలో గోతులు తీసినా ఎందుకు స్పందించడం లేదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది.

మట్టి మాఫియా చెప్తున్నట్లుగా ఇందుకు నిజంగానే మంత్రి అండగా నిలిచాడా అన్న అనుమానాలు లేకపోలేదు.బిఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలు ఆగడాలను విసిగి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన ప్రజలకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమైన నేతల అనుచరులు చేస్తున్న అరాచకాలు భంగపాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మట్టి దందాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వృక్షాలు నేలకూలి ఇతర జీవరాసులు కూడా మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయా గ్రామ పంచాయతీలు పరిపాలన పగ్గాలు చేతబట్టిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ అక్రమాలకు కళ్లెం పడుతుందా వేచి చూడాలి.

# ఆటోడ్రైవర్‌హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్...

## నడిరోడ్డుపై నడిపించిన తాడేపల్లి పోలీసులు,./

పాత కక్షల నేపథ్యంలో ఈ నెల 18(18.12.2025)వ తేదీ రాత్రి తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మదర్ థెరిసా కాలనీ సమీపంలోని అరటి తోటలో బ్రహ్మానందపురానికి చెందిన ఆటో డ్రైవర్ ఇల్లచెరువు.వెంకటరావు (32) అనే వ్యక్తిని జన్మదిన వేడుక సందర్భంగా జరిగిన చిన్న వివాదం నేపథ్యంలో మల్లినేని. సాయి భవాని అలియాస్ సాయి, వేమూరి మహేష్ బాబు అలియాస్ మహి దాడి చేసి సిమెంటు రాళ్లతో మోది హత్య చేయగా, ఈఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, సీఐ వీరేంద్ర బాబు గారి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్ట్ చేసినట్లు నిన్న(24.12.2025) జరిగిన మీడియా సమావేశంలో నార్త్ డిఎస్పీ మురళీ కృష్ణ గారు తెలిపారు.??తదనంతరం తాడేపల్లి సీఐ వీరేంద్ర బాబు గారి పర్యవేక్షణలో ఎస్సై కాజావలి గారి నేతృత్వంలోనీ ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది ఇద్దరు నిందితులను నడిరోడ్డుపై నడిపిస్తూ నడిపిస్తూ, సమాజానికి నిందితుల ప్రవర్తన తెలియజేశారు.?? ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడే వారిపై చట్టం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందనే విషయాన్ని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నేరస్తులకు గట్టి హెచ్చరికలు చేసే ఉద్దేశంతో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిందితులను రోడ్లపై నడిపిస్తూ ప్రదర్శన చేసినట్లు తెలిపారు.

# ఎక్కడ నుంచైనా ఔటర్ కు...

హైదరాబాద్, డిసెంబర్ 25, హైదరాబాద్ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు హెచ్ఎండీఏ సరికొత్త ఎలివేటెడ్ కారిడార్లను ప్రతిపాదించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు పది కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. అలాగే, షేక్‌పేట్ నాలా నుండి గండిపేట సీబీఐటీ వరకు 200 అడుగుల రహదారి విస్తరణతో పాటు భవిష్యత్తులో ఎలివేటెడ్ కారిడార్‌ను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్యారడైజ్ నుండి శామీర్‌పేట వరకు 18.5 కిలోమీటర్ల కారిడార్ పనులు ఖరారయ్యాయి.

ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరం నడిబొడ్డు నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు సిగ్నల్ లేకుండా అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు.హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో.. కోర్ సిటీ నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం ఉన్న రహదారులు పెరుగుతున్న వాహనాల రద్దీని తట్టుకోలేకపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భారీ ఎలివేటెడ్ కారిడార్లు , ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.నగరం నడిబొడ్డు నుండి ఐటీ కారిడార్‌కు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేలా ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. ఈ రహదారి ఫిలింనగర్, జడ్జెస్ కాలనీ, దుర్గం చెరువు పక్క నుండి టి-హబ్ మీదుగా సాగుతుంది.

సుమారు 10 కిలోమీటర్ల పొడవుండే ఈ మార్గంలో 7 కిలోమీటర్ల మేర అత్యాధునిక స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తారు. ఎక్కడా సిగ్నల్ లేకుండా నేరుగా ఔటర్ చేరుకునేలా దీనిని రూపొందిస్తున్నారు.మెహదీపట్నం, టోలిచౌకి నుండి గండిపేట వైపు వెళ్లే వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. షేక్‌పేట్ నాలా నుండి మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా గండిపేటలోని సీబీఐటీ కాలేజీ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 200 అడుగులకు విస్తరించనున్నారు. ఈ వెడల్పైన రహదారిపై భవిష్యత్తులో 7 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేలా డిజైన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే పాత ముంబై హైవేపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి శామీర్‌పేట ఔటర్ జంక్షన్ వరకు 18.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సుమారు 2,232 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టులో 11.65 కిలోమీటర్ల ఆరు వరుసల ఫ్లైఓవర్ ఉంటుంది. హకీంపేట వద్ద భూగర్భ టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత. ఈ కారిడార్ పూర్తయితే కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేట వైపు నుండి వచ్చే వాహనాలు నగరం లోపలికి వేగంగా రావచ్చు. దీనిని 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.హైదరాబాద్‌లో ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా.. నగర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో పని చేసే లక్షలాది మంది ఉద్యోగులకు ఈ కొత్త కనెక్టివిటీ రోడ్లు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ట్రాఫిక్ జాంలు తగ్గడం వల్ల ఇంధన వినియోగం తగ్గి.. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పడుతుంది.మణికొండ, గండిపేట, శామీర్‌పేట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల ఆయా ప్రాంతాల్లో నివాస గృహాలకు డిమాండ్ పెరుగుతుంది. మెట్రో రైలు, ఈ కొత్త ఎలివేటెడ్ కారిడార్ల మధ్య అనుసంధానం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

నగరం నలుమూలల నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు గ్రీన్ ఛానెల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయడం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలున్న నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

# కీ రోల్ కానున్న పెన్ డ్రైవ్

హైదరాబాద్, డిసెంబర్ 25, తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇన్నాళ్లూ విచారణ, అరెస్టుల చుట్టూ తిరిగిన ఈ కేసు దర్యాప్తు ఇప్పుడు ఒక పెన్‌డ్రైవ్ కేంద్రంగా మారింది. అందులో నిక్షిప్తమైన సమాచారం బీఆర్ఎస్ అగ్రనాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు వద్ద లభించిన ఈ పెన్‌డ్రైవ్‌లో ట్యాపింగ్‌కు సంబంధించిన పక్కా ఆధారాలు ఉన్నాయని సిట్ భావిస్తోంది. ఈ సాక్ష్యాల ఆధారంగానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది.ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో ప్రభాకర్ రావు అత్యంత రహస్యంగా సేకరించిన సమాచారాన్ని ఈ పెన్‌డ్రైవ్‌లో భద్రపరిచినట్లు సిట్ గుర్తించింది. ఇందులో ఉన్న వివరాలు చూసి అధికారులే విస్తుపోతున్నారు. కేవలం ఫోన్ నంబర్లు మాత్రమే కాకుండా.. హైకోర్టు జడ్జీలు, ప్రముఖ జర్నలిస్టులు, కీలక రాజకీయ నాయకులు, బడా వ్యాపారవేత్తల పూర్తి ప్రొఫైల్స్ ఇందులో ఉన్నట్లు సమాచారం. వందల సంఖ్యలో ట్యాప్ చేసిన ఫోన్ నంబర్లు, వారి వ్యక్తిగత సమాచారం ఇందులో నిక్షిప్తమై ఉందిప్రస్తుతం సిట్ కస్టడీలో ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావును ఈ పెన్‌డ్రైవ్ ఆధారంగానే అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఎల్లుండి వరకు ఆయన్ను విచారించనున్న నేపథ్యంలో.. ఈ పెన్‌డ్రైవ్‌లోని డేటాను ఎవరి ఆదేశాల మేరకు సేకరించారు.? ఎవరికి చేరవేశారు.? అన్న కోణంలో లోతుగా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను , మరో మాజీ ఎస్ఐబీ చీఫ్‌ను విచారించిన సిట్.. ఇప్పుడు ప్రభాకర్ రావు ఇచ్చే సమాచారంతో కేసుకు ముగింపు పలికే దిశగా వెళ్తోంది.అసలు ఈ ట్యాపింగ్ పర్వం ఎవరి ప్రయోజనాల కోసం జరిగింది.? అన్నదే ఇప్పుడు సిట్ ముందున్న ప్రధాన ప్రశ్న. ప్రభుత్వంలోని పెద్దల ఆదేశాలు లేనిదే ఇంతటి భారీ నిఘా యంత్రాంగం నడవడం అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుల పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. పెన్‌డ్రైవ్‌లో ఉన్న సమాచారం కను క నేరుగా రాజకీయ పెద్దలకు లింక్ అయితే, వారికి నోటీసులు ఇవ్వడం ఖాయమని పోలీసు వర్గాల టాక్. ఈ పెన్ డ్రైవ్ వ్యవహారం బయటకు రావడంతో.. అందులో ఎవరెవరి పేర్లు ఉ న్నాయన్నది ఇప్పుడు రాజకీయ, మీడి యా, న్యాయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ట్యాపింగ్ కేసులో ఇన్నాళ్లూ దొరకని కీలక లింక్ ఈ పెన్ డ్రైవ్ రూపంలో దొరికిందని, ఇదే ఈ కేసులో గేమ్ ఛేంజర్ కాబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ కేసులో మరిన్ని సంచలన అరెస్టులు లేదా నోటీసులు వెలువడే అవకాశం ఉంది.

# రోబోటిక్స్‌లో రాణిస్తున్న పెద్దపల్లి జిల్లా యువత

## -విద్యార్థులకు ఉన్నత శిక్షణ అందిస్తున్న కోడింగ్ యంత్ర రోబోటిక్స్ సంస్థ




మంథని జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలకు ఎంపికైన ఆరు టీమ్‌లు పెద్దపల్లి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.కోడింగ్ యంత్ర వ్యవస్థాపకుడు, సంస్థ డైరెక్టర్ ఒల్లాల ప్రవీణ్ గౌడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం శశి వర్ధన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోడింగ్ యంత్ర రోబోటిక్స్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలకు ఎంపికయ్యారు. పోయిన వారంలో ఓక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించబడిన రోబోఫెస్ట్ 2025?26 పోటీలలో, కోడింగ్ యంత్ర ద్వారా శిక్షణ పొందిన మొత్తం ఆరు టీమ్‌లు జాతీయ స్థాయికి అర్హత సాధించాయి. ఈ పోటీలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు కూడా కోడింగ్ యంత్ర సంస్థలో శిక్షణ పొంది, ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కోడింగ్ యంత్ర వ్యవస్థాపకుడు, సంస్థ డైరెక్టర్ ఒల్లాల ప్రవీణ్ గౌడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం శశి వర్ధన్ లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమ సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించాలని తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై పెద్దపల్లి విద్యార్థులు మెరవాలనే లక్ష్యంతో అన్ని విద్యాసంస్థలు ముందుకొచ్చి విద్యార్థులకు రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, కోడింగ్, త్రీడి ప్రింటింగ్ వంటి ఆధునిక నైపుణ్యాలు అందించాలని వారు పిలుపునిచ్చారు.

# లడ్డూ కౌంటర్ ను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్

తిరుమల శ్రీవారి లడ్డూ కౌంటర్ లో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భక్తులతో కలిసి కౌంటర్ లోకి వెళ్లి లడ్డూ జారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరు, లడ్డూ బరువును పరిశీలించారు. లడ్డూల నాణ్యతపై పలువురు భక్తులతో స్వయంగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

## బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి

## చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ఘటన

## డివైడర్ను దాటి కార్లను ఢీకొన్న ప్రభుత్వ బస్సు

## మృతుల్లో నలుగురు మహిళలు, చిన్నారి




చెన్నై చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు స్టేట్ ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ (ఎస్ఈటీసీ) బస్సు టైరు పేలడంతో జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.

పోలీసుల కథనం ప్రకారం.. కడలూరు జిల్లా ఎళుత్తూరు సమీపంలో బస్సు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా ముందు టైరు పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా సెంట్రల్ డివైడర్ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొట్టింది.

ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు ఆనవాలు లేకుండా నుజ్జునుజ్జయ్యాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు విడిచారు. మృతుల్లో కరూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాజరత్నం (69), ఆయన భార్య రాజేశ్వరి (57), డ్రైవర్ జయకుమార్ ఉన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న పుదుక్కోట్టై వాసులు ముబారక్, తాజ్ బిర్కా, సిరాజుద్దీన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడం అధికారులకు కష్టతరంగా మారింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది.

# తగ్గేదేలే అంటున్న బంగారం వెండి ధరలు...

## సామాన్యులకు అందని పుత్తడి.



కమాన్ పూర్  వెండి, బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.. తారాస్థాయిలో రేటు పలుకుతోంది. కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు. అలాగే రానున్న రోజుల్లో బంగారం కొనాలి అంటే సామాన్య మానవుడు కొనే పరిస్థితి నెలకొనలేదు. ఫిబ్రవరిలో పెళ్లిళ్లు ఉండడంతో సామాన్య మానవులు ధరలను చూసి లబోదిబో , వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్సైట్ ప్రకారం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,40,400కు చేరుకుంది. కేవలం గంటల వ్యవధిలోనే బంగారం ధరలు దూకుడు మీదున్నాయి. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ. వేల ధరమేర పెరిగి రూ.1,31,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర గురువారం  కూడా అదే ట్రెండ్ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ. 5 వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి, వెండి ధరలు చుక్కలను అంటాయి. 24 క్యారెట్ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది. అక్టోబర్లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5 శాతం మేర పెరిగింది. ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70డాలర్లకు చేరువైంది. ఫెడ్ రేట్లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు. . ఇదే డిసెంబర్ 24వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,40,400కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 పెరిగి రూ.1,30,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. బంగారం ధర ఇలాగే ఉంటే సామాన్యులు మాత్రం బంగారం దిక్కు చూడకుండా రోల్డ్ గోల్డ్ వేసుకునే పరిస్థితి నెలకొంది అని సామాన్యులు తెలుపుతున్నారు. రానున్న ఫిబ్రవరి పెళ్లిళ్ల సీజన్లో బంగారం ధర ఎంతవరకు పరుగెడుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# సికింద్రాబాద్ లో వాజ్ పేయికి నివాళులు

సికింద్రాబాద్.. అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతి సందర్భంగా జెబిఎస్ పార్క్ లోని ఆయన విగ్రహానికి  తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమానికి బండారు దత్తాత్రేయ,కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,భాజాపా అధ్యక్షుడు రామచందర్ రావు,మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,కార్పొరేటర్లు హాజరయ్యారు. గవర్నర్ జిష్ణుదేవ వర్మ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారతదేశ అభివృద్ధిలో కీలక మార్పులు తీసుకువచ్చిన స్ఫూర్తి ప్రదాతగా వాజ్పేయిని అభివర్ణించారు. గొప్ప దార్శనికత, దూరదృష్టి, ఆదర్శవంతమైన నేతగా దేశ చరిత్రలో నిలిచారని అన్నారు. గ్రామీణ సడక్ యోజన, సర్వ శిక్ష అభియాన్, మొబైల్ ఫోన్స్ రంగంలో దివంగత ప్రధాని వాజ్పేయి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. భారతదేశన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. హైదరాబాదు నగరంలో మరిన్ని వాజ్పేయి విగ్రహాలు రావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో  మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో  మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటునాను. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ  బోధించిన  క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు..

యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలికెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజన్ తోపా ను కెసిఆర్ అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కిట్టు అందించడం లేదు, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుపతి గురువారం నాడు వారాంతపు సెలవుల నేపథ్యంలో అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్లలోకి రావడం జరిగింది. మొదట ఎస్ఎస్డి  టోకెన్స్ జారీ  పూర్తి కావడంతో భక్తులు ఒక్కసారిగా దివ్య దర్శన టోకెన్లకు ఎగబడ్డారు.ఈ క్రమంలో  విధుల్లో ఉన్న పోలీస్, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై క్యూ లైన్ లలో పరిస్థితిని అదుపు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.

# సేవా కార్యక్రమాలు మరువని ప్రజలు

## సెన్సేషనల్ తీర్పు ఇచ్చిన బూరుగుపల్లి గ్రామస్తులు

## వినూత్న  కార్యక్రమాలతో జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్




చొప్పదండి  నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే తపనతో తన శాయ శక్తుల పరి తపిస్తూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు సహాయాలు రక్తదానాలు ఇలా ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టిన దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ కు బూరుగు పల్లి గ్రామ ప్రజలు పట్టం కట్టారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో గౌడ కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందిన కీ. శే.దూలం బక్కయ్య గౌడ్ లచ్చవ్వ దంపతుల ఏకైక పుత్రుడు దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ మధ్యతరగతి కుటుంబానికి చెందడంతో తన శక్తికొలది విద్యాభ్యాసం కొనసాగించి ల్యాబ్ టెక్నీషియన్ గా పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో పనిచేస్తూ గత కొంతకాలంగా నమ్మకంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ తనకు వచ్చిన సాలరీలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ వస్తున్నాడు. తన సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తన స్నేహితులు కూడా తనకు అండగా నిలబడి ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆర్దిక సహాయాలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర మొత్తం కుదిపేసిన కరోనా వైరస్ లాక్ డౌన్ సమయంలో నిరుపేదలకు ఉచిత నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. హాస్పిటల్స్ లో అడ్మిట్ అయి అత్యవసర సమయంలో రక్తం అందక ఇబ్బంది పడుతున్న వారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి 56 సార్లు పైగా తానే స్వయంగా రక్తదానం చేస్తూ మరియు ఇతర స్నేహితులతో కూడా రక్తదానం చేపిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడాడు. గ్రామాలలో వైద్యం అందక డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వారికి ఇతరత్రా ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి అండగా నిలిచి తన మిత్ర బృందంతో కలిసి ఆర్థిక సహాయాలు చేశాడు. బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేందుకు తన కృషి ఎంతో ఉంది. గ్రామంలో హాస్పిటల్స్ కు వెళ్లి పేద ప్రజలు అధిక బిల్లులతో బాధపడుతున్న వారికి తానే స్వయంగా సంబంధిత డాక్టర్లతో మాట్లాడి బిల్లులను తగ్గించడం పరీక్షలలో రాయితీలు ఇప్పించడం ఉచితంగా వైద్య పరీక్షలు చేపించడం జరిగింది. బీజేపీ ఓ బి సి జిల్లా మోర్చా అధ్యక్షులుగా కొనసాగుతూ ఎంపీ బండి సంజయ్ కుమార్ అండదండలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాడు. గంగాధర మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగి మండలంలో ఎంతోమందికి సహాయ కార్యక్రమాలు చేపట్టి ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేపించాడు. బూరుగుపల్లి గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన నేనున్నాను అంటూ అందరి ఇంటిలో కుటుంబ సభ్యులు ఉన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ప్రజల మద్దతుతో గ్రామ సర్పంచిగా పోటీలో నిలబడి ప్రత్యర్థులపై అత్యధిక మెజారిటి సాధించి జిల్లాలోనే చరిత్ర సృష్టించాడు. బూరుగుపల్లి గ్రామ ప్రజలు డబ్బులకు ప్రలోభ పడకుండా దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ గతంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి గ్రామానికి నిజమైన సేవ చేసే నాయకుడు కావాలని సర్పంచ్ గా గ్రామస్థులు భారీ మెజార్టీతో గెలిపించి పట్టం కట్టారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత భారీ ఊరేగింపుగా గ్రామంలో తిరిగి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సర్పంచ్ గా బాధ్యతలను గ్రామపంచాయతీ భవణంలో నాలుగు గోడల మధ్య తీసుకోకుండా లో గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద బహిరంగంగా ప్రజల సమక్షంలో దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ సర్పంచ్ గా తన బాధ్యతలను చేపట్టి పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రామంలో మృతి చెందిన వారి దహన సంస్కారాలు కేవలం ఒక్క రూపాయికే చేసున్నట్లు తీర్మానం చేసి తొలి సంతకం చేశాడు. గ్రామంలో పుట్టినరోజు సందర్భంగా వారి ఇంటికి గ్రామపంచాయతీ నుండి పాలకవర్గం సభ్యుల చేతుల మీదుగా ఒక మొక్కను పంపించి శుభాకాంక్షలు తెలిపుతున్నట్లు ప్రకటించి పర్యావరణానికి ప్రాముఖ్యత కల్పించాడు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి పాలకవర్గంతో సమావేశమై నిర్ణయాలు తీసుకున్నాడు. చికెన్ సెంటర్ ల నుండి వ్యర్థ పదార్థాలను పరిసర ప్రాంతాల్లో వేయకుండా వరద కాలువ సమీపంలో ప్రత్యేక గోతి తవ్వించి అక్కడే పడేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చికెన్ సెంటర్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పాలకవర్గం సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు. ఇలా వినూత్న నిర్ణయాలు తీసుకున్న బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ రాష్ట్రంలోనే సెన్సేషనల్ అయ్యాడు. సర్పంచ్ గా తాను తీసుకున్న నిర్ణయాలకు గ్రామ ప్రజలు జిల్లాలోని ఆయా గ్రామాల ప్రజలు కూడా సోషల్ మీడియాలో చూస్తే ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి నివార్థ సేవా గుణం ఉన్న నాయకులు ఈ తరంలో ఉండడం చాలా అరుదుగా ఉండాలని ఇలాంటి యువ నాయకులు, విద్యావంతులు ముందుకు వచ్చి కలుస్తమైన రాజకీయాలను మార్చి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# పేద క్రైస్తవ కుటుంబాలకు రైస్ బ్యాగ్ లు పంపిణి...

## ప్రపంచ శాంతి, ప్రేమ కు ఏసుక్రీస్తు భోదనలు ఆదర్శం: విహెచ్ఆర్

### క్రైస్తవ కుటుంబాలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ...

### రామగుండం ప్రజలు అబద్రతలో ఉన్నారు.ప్రజలు సంఘటితమైతేనే రౌడీ పాలన అంతమైతది.కాలుష్యం అంతం...

### సుభీక్ష రామగుండం నాలక్ష్యం: వ్యాల్ల హరీష్ రెడ్డి




గోదావరిఖని: క్రిస్మస్ డే సందర్భంగా గోదావరిఖని లోని కల్వరి సువార్త సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేళ్ళ హరీష్ రెడ్డి పాల్గొని క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్టర్ జీవరత్నం తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. 30మంది పేద క్రైస్తవ కుటుంబాలకు 25కిలోల రైస్ బ్యాగ్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులు అంటే కెసిఆర్ గారికి అమితమైన ప్రేమ అని అన్నారు కెసిఆర్ పాలనలో క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాలికి శాంతి, ప్రేమా, సేవాగుణం నేర్పించాయని పేర్కోన్నారు. రామగుండం ప్రజలు అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని, అధికారులు, పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలు పాటిస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఇండ్లు కూల్చడమే ప్రజా పాలననా అని ప్రశ్నించారు. ప్రజలు సంఘటితమైతే రౌడీ పాలన అంతమవుతుందని సూచించారు. ప్రస్తుతం రామగుండం దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుతుందని కాలుష్యాన్ని తరిమికొట్టి ఆరోగ్య సేవ గుణం గల రామగుండం గా తీర్చిదిద్దేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్ రావు, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి సిగిరి రాము  కొండా సురేష్ పొయిల రవి  కే రాములు అనిల్   అల్లి గణేష్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి న్యాయం చేయాలి

### అభివృద్ధి పేరుతో కూల్చివేతలు తగదు.

### బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.




గోదావరిఖని :ఇటీవల గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అక్రమంగా కూల్చివేసిన సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి అండగా ఈరోజు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నిలిచారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ అధికారులు సిరి శెట్టి మల్లేష్ జీవనాధారమైన ఇల్లును కూల్చివేయడంతో, మల్లేష్ కుటుంబంతో సహా అదే ప్రదేశంలో టెంట్ వేసుకుని న్యాయపోరాటానికి దిగారు. ఈ పోరాటానికి సంఘీభావంగా ఈరోజు సంధ్యారాణి అక్కడికి చేరుకొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మల్లేష్ అన్న కుటుంబానికి ఆధారమైన ఇల్లును కూల్చివేసి వారిని రోడ్డుమీదికి తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి అంటే నిర్మాణాలు జరగాలి కానీ కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదని అన్నారు. రామగుండం ప్రజల పరిస్థితి కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా వారినే రకరకాలుగా వేధిస్తూ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యేలా వారి పాలన సాగుతోందని ఆరోపించారు. మల్లేష్ అన్నకు తక్షణమే న్యాయం చేయాలని, కూల్చివేసిన అదే స్థలంలో మళ్లీ షాపు/ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,గుండబోయిన భూమయ్య మరియు సీనియర్ నాయకులుమెరుగు హనుమంత్ గౌడ్,సులువ లక్ష్మీనరయ్య,పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్,కుమ్మరి మల్లేష్,అందే రాజ్ కుమార్, పంగ రవి,అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు,మీస వికాస్,జక్కుల పద్మ,వంశీ,ఏరుకొండ తిరుపతి,హనుమాన్ల వెంకటేష్,కళ్యాణ్,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## కళాశాల వద్ద నుంచి వైన్ షాపును తరలించాలి.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల కేంద్రంలో వైన్స్‌లపై ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అఖిలపక్ష ఆందోళన చేశారు విద్యార్థులను మద్యపానానికి బానిసలు చేస్తే ఊరుకునేది లేదని నాయకుల హెచ్చరించారు. చిట్యాల మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీనరసింహ వైన్స్ కారణంగా జూనియర్ కాలేజీ విద్యార్థులు మద్యపానానికి బానిసలవుతున్నారని ఆరోపిస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, వీ సీ కే యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు ? వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్ఎఫ్‌కే సాగర్, టీ ఆర్ పీ యూత్ జిల్లా అధ్యక్షులు బండి సునిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ?రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైందని, నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండాల్సిన వైన్ షాపులు మండల కేంద్రాల్లో, కాలేజీలకు అతి సమీపంలో కొనసాగడం వల్ల విద్యార్థులు మద్యపానానికి అలవాటుపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థినీలు, మహిళలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైన్ షాప్ అనుమతుల విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, చిట్యాల మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపులను ఊరికి దూరంగా తరలించడంతో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల తరఫున డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్, విష్ణు, మహేష్ కుమార్, కిట్టు, సిద్ధు, చింటూ, మహేష్తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు... డిప్యూటీ సీఎం భట్టి

ప్రపంచవ్యాప్తంగా మనుషులు ప్రేమ ఆప్యాయతతో జీవించాలి యాంకర్...మధిర నియోజకవర్గంలోని బయ్యారం చర్చిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ..చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చ్ కు చేరుకున్న సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బయ్యారం చర్చ్ కు రావడం ఫాదర్ తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం మరియు దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతో బతికేలా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ చర్చి నుంచి ప్రభువును ప్రార్థిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్ తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతానన్నారు. కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుంది అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. ప్రభువు చూపించిన మార్గంలో పయనిస్తూ తోటి వారి కోసం పనిచేద్దామని మరోసారి ఎంతో చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవాలు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను. బయ్యారంలో అభివృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవంతుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగపడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా విస్మస్ శుభాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేస్తున్నానన్నారు.

### ఒడిశాలో ఎదురు కాల్పులు

### ఐదుగురు మావోయిస్టులు మృతి

భువనేశ్వర్ ఒడిశాలో మావోయిస్టులపై భద్రతా దళాలు భారీ విజయం సాధించాయి. ఒడిశా స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఌూఉ) బలగాలు, మావోయిస్టుల మధ్య ఒడిశాలోని కంధమాల్ జిల్లా పరిధిలో తీవ్ర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కంధమాల్ జిల్లాలోని బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధి గుమ్మా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. సర్చింగ్ సమయంలో వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఏసీఎం బారి అలియాస్ రాకేశ్ (రాయగడ) ? సుక్మా నివాసి, అమృత్ ? ప్లాటూన్ మెంబర్ (సప్లై దళం), బీజాపూర్ నివాసి గా గుర్తించారు. ఘటనా స్థలంలో ఒక రివాల్వర్, ఒక 303 రైఫిల్, వాకీటాకీతో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు, కంధమాల్ జిల్లా చాకపాడా ప్రాంతంలో మరో ఎదురుకాల్పు జరిగింది. ఎస్వోజీతో పాటు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (అఖీఖఈ) సంయుక్త బృందం మావోయిస్టులతో తలపడింది. ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించాయి.

## పత్రికల్లో మీడియాలో తప్పుడు ఆరోపణలు ప్రచురించిన పత్రిక రిపోర్టర్లకు లీగల్ నోటీసులు.

### జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,

జమ్మికుంట, రాజకీయ పార్టీ నాయకులు కొంతమంది విలేకరులు నాపై కావాలని రాజకీయంగా నన్ను ఇబ్బందులు గురిచేయాలనే ఉద్దేశంతో నాపై, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం శివారులో గల అంజన టౌన్ షిప్ పైన తప్పుడు ఆరోపణలు రాతలు రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఏదైనా చట్టాల ద్వారా వారికి సమాధానం చెప్తానని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, అన్నారు. గురువారం రోజున తన నివాసంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి రాజేశ్వరావు, మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కొనే దమ్ము లేక కొంతమంది ఒక పత్రిక ఒక మీడియా ఛానల్ విలేకరులను ఆసరా తీసుకొని నాపై తప్పుడు రాతలు రాపిస్తున్నారని అన్నారు. అంజనా టౌన్ షిప్ పైన తప్పుడు వీడియోలు తప్పుడు రాతలు విలేకరులకు లీగల్ నోటీసులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు గురిచేస్తూ అంజన టౌన్ షిప్ పై ఎంతోమంది ఫిర్యాదులు చేశారని ప్రభుత్వాధికారులు వచ్చి ఎలాంటి ప్రభుత్వ భూమి అంజనా టౌన్ షిప్ లో లేదని నిర్ధారించిన కానీ కొంతమంది అందులో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలను నన్ను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం అంజన టౌన్ షిప్ లేఔట్ ప్రారంభించినప్పుడు అన్ని రకాలుగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే అందులో క్రయవిక్రయాలను ప్రారంభించామని అప్పటినుండి ప్రభుత్వం ఏ విధంగా అయితే లేఅవుట్ పర్మిషన్ ఇవ్వడానికి ఎలాంటి అర్హతలు ఉండాలో అన్ని పత్రాలు సంబంధిత అధికారులకు సమర్పించిన తర్వాతనే ప్రారంభించామని రాజేశ్వర్ రావు, తెలిపారు. ఒక మీడియా ఛానల్ ఒక పత్రిక రిపోర్టర్ ను అడ్డుపెట్టుకొని నా పైన తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదని రాజేశ్వరరావు విలేకరుల సమక్షంలో హెచ్చరించారు.

### వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త హత్య..

### ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, ప్రియుడు అరెస్ట్

నాగర్‌కర్నూల్ అచ్చంపేట పట్టణం మారుతి నగర్ కాలనీలో సంచలన హత్య కేసు వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య, అదే సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో తన భర్తను హత్య చేసిన ఘటన కలకలం రేపుతోంది. అచ్చంపేట మారుతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మణ్ నాయక్ (38), పద్మ (30) దంపతులు. గత నెల 25న లక్ష్మణ్ నాయక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, ఈ ఘటనపై అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. 2024 డీఎస్సీ ద్వారా ఎంపికై ఉప్పునుంతల మండలం బట్టుకాడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పద్మకు, తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాత్లావత్ గోపి అనే ఉపాధ్యాయుడితో వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ అక్రమ సంబంధానికి లక్ష్మణ్ నాయక్ అడ్డుగా మారడంతో, అతన్ని హతమార్చాలని పద్మ, గోపి కలిసి కుట్ర పన్నినట్లు విచారణలో తేలింది. గత నెల 24న రాత్రి నిద్రలో ఉన్న లక్ష్మణ్ నాయక్ ముక్కు, నోటిని గుడ్డతో మూసి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. హత్య అనంతరం మరుసటి రోజు ఉదయం ఏమి తెలియనట్లు పద్మ పాఠశాలకు వెళ్లింది. అనంతరం ఇంటి యజమానికి ఫోన్ చేసి, తన భర్త ఫోన్ ఎత్తడం లేదని, తనకు భయంగా ఉందని ఆందోళన నటించినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంటికి వచ్చాక భర్త మృతిచెందినట్లు నమ్మించడంతో, మృతుడి తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సూక్ష్మంగా విచారణ జరిపిన పోలీసులు, అక్రమ సంబంధమే హత్యకు కారణమని ఆధారాలతో రుజువు చేశారు. ఈ మేరకు పద్మ, రాత్లావత్ గోపిలను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

### సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

బద్వేల్ నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు నియోజకవర్గ ఇంచార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రూ. 19,64,872/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గంలోని పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని, ఈ నిధి ఎంతోమందికి భరోసానిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళ్రెడ్డి ఎక్స్ స్టేట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ ఈగ సుబ్బారెడ్డి శివయ్య స్వామి టీడీపి పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# హరీష్ రావుకు కౌంటర్ ఇచ్చిన చామల కిరణ్ రెడ్డి

## దయ్యాలు వేదాలు వల్లించినట్లు హరీష్ రావు వ్యవహార శైలి ఉంది



**యదాద్రి భువనగిరి ప్రజాబలం ప్రతనిధి:** నీతులు ఎదుటి వారికి మాకు కాదు అన్నట్లు హరీష్ రావు మాట్లాడుతున్నారుమీ మామ కేసీఆర్ తిట్ల పురాణం,బూతులు ఒకసారి చూడు హరీష్ రావుఉద్యమం సమయంలో నోటికి వచ్చిట్లు కేసీఆర్ మాట్లాడారుబూతులు మాట్లాడే పేటెంట్ హక్కులు కేసీఆర్ కు వచ్చాయిఅసలు రాజకీయాల్లో తిట్ల పురాణం మొదలుపెట్టింది కేసీఆర్కేసీఆర్ రాజకీయంగా మాట్లాడితే రేవంత్ రెడ్డి రాజకీయాలు మాట్లాడతారుకేసీఆర్ తిట్ల పురాణం మాట్లాడితే రేవంత్ రెడ్డి మీకంటే ఎక్కువ తిట్లు తిట్టగలరుకేసీఆర్ ఓడిపోయిన తర్వాత రెండు ఏళ్ల తర్వాత బయటకు వచ్చి తోలు తీస్తామంటే చూస్తూ ఊరుకోవాలా...?సీఎం స్థాయి వ్యక్తిని తోలు తీస్తామంటే మర్యాదగా మాట్లాడాలా...?చెట్టుకు కట్టివేయాలు,లాగులో తొండలు విడవాలి అని హరీష్ రావు మాట్లాడుతున్నారుహరీష్ రావు వేదాంతాలు,పాండిత్యం వల్లిస్తున్నారుకేటిఆర్ చిన్న,పెద్ద తేడా లేకుండా మాట్లాడుతున్నారుఐటీ,అయినా ఇరిగేషన్ అయినా నాకు తప్ప ఎవరికి తెలియదని కేటీఆర్ భావిస్తున్నారుహరీష్ రావు నీతులు కేసీఆర్, కేటీఆర్ కు చెప్పాలిమీరు పద్ధతిగా మాట్లాడితే రేవంత్ రెడ్డి పద్ధతిగా సమాధానం చెప్తారుకేసీఆర్ అసెంబ్లీకి రావాలినీళ్లు,నిజాలపై అసెంబ్లీలో చర్చ చేద్దాముమీ పదేళ్ల పాలనలో జరిగిన అవకతవకలు,అవినీతిపై చర్చ చేద్దాముమీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీకు రేవంత్ రెడ్డి అదే స్థాయిలో సమాధానం చెప్తారురేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేసి మిమ్మల్ని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు.2029 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఇంటికి పంపిస్తారుమీరు మారండి ప్రతిపక్ష నాయకులుగా సలహాలు, సూచనలు ఇవ్వండిసీఎం,మాజీ సీఎం ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని బండి సంజయ్ అన్నారుబండి సంజయ్ భాష గురించి మాట్లాడుతున్నారుమేము చెప్పే అంశాలను ఆ దద్దమ్మలకు చెప్పాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేస్తున్నా

# క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సంగారెడ్డి చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆసుపత్రి సిబ్బంది, పేషంట్ల సమక్షం లో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, రాక్ చర్చ్, సన్ చర్చ్, సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చర్చి లలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు... అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. .చర్చి పెద్దలు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు. ..ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్ద్రతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ , క్రిస్టియన్ కోఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు రిమాండ్ పొడిగింపు

**జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న పిన్నెల్లి బ్రదర్స్ జనవరి 7 వరకు రిమాండ్ పొడిగించిన జడ్జి**

**ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులు**

జంట హత్యల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించారు. నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి వర్చువల్ గా విచారించారు. వీరి రిమాండ్ ను జనవరి 7వ తేదీ వరకు పొడిగించారు. కేసు వివరాల్లోకి వెళితే... ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. అన్నదమ్ములు ప్రయాణిస్తున్న బైకును కారుతో ఢీకొట్టి, బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. ఈ కేసులో పోలీసులు 9 మందిని నిందితులుగా చేర్చారు. వీరిలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏ6గా, పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని ఏ7గా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీరు నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

# అయిదు తరాల అపురూప సమ్మేళనం

హైదరాబాద్: ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుతతరుణంలో ఇదొక అపురూప సన్నివేశం. ఒకే కుటుంబానికి చెందిన దాదాపు 200 మంది ఒక వేదికపై కలుసుకుని ఆనందానుభూతిని పొందిన సందర్భమిది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కొంతం కిష్టయ్య, అమ్మాయి దంపతుల వారసులు గురువారం హైదరాబాద్ కొండాపూర్ లోని అపర్ణా సెరేన్ కమ్యూనిటీ లో కలుసుకున్నారు. 80 ఏళ్ల వృద్ధులు మొదలుకొని ఆరు నెలల శిశువుల వరకు అయిదు తరాల వారు ఇందులో పాలు పంచుకున్నారు. సామాన్య నేపథ్యం నుంచి మొదలైన ఒక కుటుంబం, కేవలం చదువునే ఆయుధంగా మలుచుకుని ఐదు తరాల సంబరాన్ని జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ కుటుంబం, నేడు సమాజంలో పదిమందిని నడిపించే నాయకత్వ స్థానాలకు ఎదగడం విశేషం.ఈ అపురూప కలయికలో నాటి కష్టాలను తలుచుకుంటూ, నేటి విజయాలను చూసి ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ మూలాలను మరువకుండా, విద్య ద్వారా తలరాతను మార్చుకోవచ్చని నిరూపించిన ఈ ఐదు తరాల ప్రయాణం నేటి సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి. పెద్దల ఆశీస్సులు, పిల్లల ప్రగతి కలగలిసిన ఈ వేడుక ఒక అద్భుత దృశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా కుటుంబ వృక్షాన్ని చిత్రరూపకంగా ప్రదర్శించారు.తర్వాత ప్రతి కుటుంబానికి చెందిన వారు పరిచయం చేసుకున్నారు. ఆటపాటలు, చిన్నారుల కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంథని ఫ్యామిలీ గ్రూప్ వాట్సాప్ బృందం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి అనేక వ్యయ ప్రయాసలకోర్చి, చలిని కూడా లెక్క చేయకుండా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ పెద్దల విలువలు, సభ్యులందరి ఫొటోలు, పరిచయాలతో ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విదేశాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులు ఆన్లైన్ లో పాల్గొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రస్తుతం అత్యంత అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

# శాంతి సందేశం ఇచ్చిన యుగ కర్త ఏసుక్రీస్తు.

## శాతరాజు పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున శాతరాజు పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గుడిసె సదానందం స్వగృహంలో జరిగిన క్రిస్మస్ వేడుకల లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు భూమి పై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఒకటవ, రెండవ వార్డ్ అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్, ఐత వెంకటేశం, రాజిరెడ్డి, సాయిబాబు, వెంకటేష్, ప్రకాష్, శ్రీకాంత్, అక్షయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ పి.అంటోని కి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్ ,టి.సతీష్, తదితరులు

# నల్గొండ జిల్లా బీజేపీ లో భగ్గుమన్న విభేదాలు




నల్గొండ డిసెంబర్ 25 ;నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది.ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# గంజాయి పెడ్లర్ల అరెస్ట్.. భారీగా గంజాయి స్వాధీనం



హైదరాబాద్ (బోడుప్పల్) డిసెంబర్ 25 మేడిపల్లి పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ సిబ్బంది మేడిపల్లిలో గంజాయి పెడ్లర్లపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పృథ్వీరాజ్, రాహుల్, అక్రం, షఫీలను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పృథ్వీరాజ్ హైదరాబాద్ చెంగిచెర్లకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కొవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయిన ఇతను ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఇక నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు డిసెంబర్ 31 వరకూ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. తొలి రోజే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో 304 మంది పట్టుబడ్డారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 వాహనాలను సీజ్ చేశారు.

# టీం ఫోర్ తో మాజీ ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ అధికారుల కుమ్మక్కు







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25** డిసెంబర్ 2025మణికొండ సర్కిల్ పరిధిలో టీం ఫోర్ బహుళ అంతస్తు సముదాయం వారి స్వార్థ పూరిత చర్యలతో ల్యాంకో హిల్స్ రహదారిలో గల 132 కె.వి సబ్ స్టేషన్ నుంచి పైప్ లైన్ రోడ్డు లోని ఎల్.ఐ.సి కాలనీ వరకు బలిష్టముగా ఉన్న రహదారి మార్గాన్ని ఇష్టా రాజ్యంగా త్రవ్వకాలు చేసి మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలివేసి మురుగు నీటి డ్రైనేజ్ పారుదల పైప్ లు వేయడం జరిగినది. తత్ ఫలితముగా అంజలి గార్డెన్స్, లక్ష్మీ నగర్ కాలనీ రహదారి చెత్తకుప్పలకు నిలయమై దోమలు వ్యాప్తి చెందుతున్నవని మరియు రోడ్డు దెబ్బతినడం వలన పరిసర ప్రాంతాల నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రమాదాలకు గురవు తున్నారనీ వాపోయారు. రహదారి పునర్నిర్మాణం కొరకు మున్సిపల్ శాఖ దాదాపు 80 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్డు వేయడం, అట్టి రోడ్డు ఇప్పటికే ఐదుసార్లు మరమ్మత్తులు చేయడం పరిపాటిగా జరిగినను రెండు ప్రధాన జంక్షన్లలో అసంపూర్తి పనుల కారణముగా, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం పూర్తి అయి వారియొక్క మురుగు నీటి పారుదల ఇట్టి పైప్ లైన్ లో కలపడం వలన రాబోవు కాలంలో మురుగు నీటి వాసన పెరుగు తుందని, ప్రస్తుతం ఎదుర్కొంటున్న దోమల బాధ ఇబ్బడి ముబ్బడై పిల్లలు, వయోజనులు అనారోగ్యం పాలవుతారని స్థానికులు తమ వ్యధను తెలియ జేసినారు. ఇట్టి పైపు లైన్ వేయడంలో, రోడ్డు పునర్నిర్మాణంలో మణికొండ పురపాలక సంఘ మాజీ వార్డు ప్రజా ప్రతినిధుల సిఫారసుల మేరకు, మునిసిపల్ అధికారులు లోపాయికారి ఒప్పందం చేసుకొన్నారని, అందుకు గాను విజిలెన్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు జరుపాలని, నాసిరకం పనులు చేసినందుకు మరియు ప్రజా సొమ్ము వృధా చేసినందుకు బాధ్యులైన అధికారులపై, కాంట్రాక్టర్ లపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తోన్నారు. రాబోవు కాలంలో కామారెడ్డిలో గతములో పడ్డట్టు భారీ నుంచి అతి భారీ వర్షాలు మణికొండలో పడితే ల్యాంకో హిల్స్ కూడలి ఎగువ ప్రాంత నుండి రహదారి ద్వారా వర్షపు నీరు పల్లపు ప్రాంతమైన అంజలి గార్డెన్స్ మరియు లక్ష్మీనగర్ కాలనీలు, పల్లపు ప్రాంతాలైన పాత మణికొండ ఊరితో పాటు లోతట్టు ప్రాంతాలు మొత్తంగా ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఎంతైనా ఉన్నదని స్థానికులు తెలియ జేసినారు. పరిష్కార మార్గంగా అపర్ణ జీవన్ నుంచి మర్రిచెట్టి శివాలయం వరకు బుల్కాపూర్ నాలాని పునర్ నిర్మించి ఎగువ ప్రాంత వర్షపు నీరు మరియు మురుగు నీరు పారుదలకు వీలుగా సంబంధిత అధికారులు ప్రత్యేకించి హైడ్రా డిపార్ట్మెంట్ వారు సత్వరమే చర్యలు చేపట్టి మణికొండ ప్రాంత ప్రజలను రాబోవు విపత్తుల నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబు రావు, చెరుకూరి బాలాజీ, బిందు, బొడ్డు శ్రీధర్, దేవి ప్రియ తది తరులు వినమ్ర పూర్వక వినతి గావిస్తూన్నారు.

# స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ముస్తాబాద్ మండలంలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో స్కానింగ్ మిషన్ యొక్క వివరాలు, రేడియాలజిస్ట వివరాలు, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ బోర్డులను గోడలపై ప్రదర్శించాలని, ఫామ్ ఎఫ్ ఆడిట్లో పొందుపరిచిన వివరాలను మరియు ఆన్లైన్లో నమోదు వివరాలను తనిఖీ చేసినారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లు విధిగా ఫారం ఎఫ్ లను ఆన్లైన్లో నమోదు చేయవలసిందిగా, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ తెలియజేయడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘించిన ఎడల 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 50,000 రూపాయలు జరిమానా విధిస్తామని, రేడియాలజిస్ట్ పేర్లను పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం నమోదు చేయవలసిందిగా, నమోదు చేయనివారు స్కానింగ్ చేసిన, స్కానింగ్ మిషన్ వివరాలు తప్పనిసరిగా ఈ పి సి పి ఎన్ డి టి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లో నమోదు చేయవలసిందిగా, లేనియెడల స్కానింగ్ సెంటర్లను రద్దు చేస్తామని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ నాగేంద్రబాబు, డిప్యూటీ డెమో రాజకుమార్, మానాల స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్ పాల్గొన్నారు.



# తిరుమలలో భక్తుల తోపులాట

తిరుమలలో భక్తుల మధ్య తోపులాట జరిగింది. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద క్యూలైన్ లో శ్రీవారి దర్శన టికెట్ల కోసం భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఒకరినొకరు తోసుకున్నారు. పోటీపడుతున్న భక్తులను నియంత్రించలేక భద్రతా సిబ్బంది ఇబ్బందిపడ్డారు. దీంతో పోలీసులు వారిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఒకరిద్దరు భక్తులు తోపులాటలో కిందపడిపోయారు. టికెట్ల వద్ద తోపులాట జరగకుండా కనీస ఏర్పాట్లు చేయలేదు అంటూ భక్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల తాకిడి పెరిగితే టికెట్ కౌంటర్ల సంఖ్యను పెంచలేరా అని ప్రశ్నించారు. వీఐపీలకే కాకుండా సామన్య భక్తులకు సైతం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఏపీలో ఇప్పటికే పలు ఆలయాల్లో భక్తుల తొక్కిసలాట కారణంగా ప్రమాదంలో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో అలాంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా ఉండేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గురువారంనాడు గాంధీభవన్లో క్రిస్టమస్ సందర్భంగా కేక్కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇషారాణి నేషనల్ క్రిస్టియన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ,ఎఐసీసీ ఓబిసీ కో ఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ సెయింట్ సెల్ ఛైర్మెన్ ప్రీతమ్ తదితరులు పాల్గోన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి పట్టణం లోని మహబూబ్ సాగర్ చెరువులో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ చేప పిలల్లను వదిలారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా లెక్కలేని విధంగా కాకుండా, నాణ్యమైన చేప విత్తనాలను అందిస్తుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మత్స్య,పాడి పరిశ్రమల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వం లో భవిష్యత్ లో మత్స్యకారుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు,ఈ కార్యక్రమంలో మత్స్య శాఖా అధికారులు, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడు నగేష్ ,చిదంబర సాయి, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా రవీందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక రోడ్డు సమీపంలో గల రెడ్డి సంఘం భవనంలో ఉపసర్పంచ్ ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ అర్బన్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం గౌరవ అధ్యక్షుడిగా అనుపురం గ్రామ ఉపసర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగిలిన కార్యవర్గ సభ్యులను కూడా ఏకాభిప్రాయంతో ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా పండుగ శంకరయ్య, బేజుగం మహేష్, ప్రధాన కార్యదర్శిగా మచ్చ శేఖర్, సహాయ కార్యదర్శిగా పండుగ శ్రీనివాస్, సలహాదారుడుగా వేముల నాగరాజు, అధికార ప్రతినిధిగా నాగారపు కొమరవ్వ, మరియు కోశాధికారిగా సిలువేరి ప్రశాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వనపట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఉపసర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉపసర్పంచ్ ల పాత్ర కీలకమని, వారి ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, వేములవాడ అర్బన్ మండలాన్ని జిల్లాలోని ఆదర్శంగా నిలుపుతానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నిక పట్ల మండలంలోని ఉపసర్పంచ్ లందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రంగారెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో క్రీస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి..ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చిలు కిటకిటలాడుతున్నాయి..అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు..ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్నారు.మియాపూర్ కల్వరి టెంపుల్ లో క్రీస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం 6 గంటల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్వరి టెంపుల్ లోని సువార్త సందేశాలను తిలకించారు..ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రిస్టియన్ టెంపుల్ లో ఒకటైన కల్వరి టెంపుల్ లో బ్రదర్ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఏసుక్రీస్తు జననం పై కళాకారులు చేసిన నాటకం అందరిని ఆకట్టుకుంది.ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను తిలకించేందుకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు..

# ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

## రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పంపిణీ చేశారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30 శాతం కమీషన్ రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100 శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అందజేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత,



డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎంఎస్ ఇంచార్జి శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,(ప్రజాబలం ప్రతినిధి)**నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశములో జాయింట్ కలెక్టర్ గడ్డం నగేష్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల సంస్థ, జిల్లా వైద్య అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ , జిల్లా రవాణా శాఖ అధికారులు పాల్గొని వినియోగదారులకు ప్రశ్నించే హక్కు కలదని, వస్తువును కొనుగోలు చేసినప్పుడు రశీదు (బిల్లు) పొందాలని సూచించారు ,



ఈ జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ః:డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్థవంతంగా కేసుల పరిష్కారం పై చౌక ధరల డీలర్లకు, ఇూ+ గ్యాస్ ఏజెన్సీ , పెట్రోల్ పంపు యజమానుల కు అవగాహన కల్పించడమైనది.

# యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించిన కమర్తపు మురళి కాటంనేని దంపతులు



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 25 (ప్రజాబలం)** ఇల్లందు క్రాస్ రోడ్ నందు యువరాజ్ జెంట్స్ షోరూమ్ ను ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామని ఇక్కడ రైమాండ్ లినెన్ క్లబ్ , అరవింద్ సియారామ్స్ రాంరాజ్ రూబీ వంటి బ్రాండెడ్ ఐటమ్స్ దొరుకుతాయని తెలిపారు ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల ఫాబ్రిక్స్ పై అప్ టు 20 ఆఫర్ ఉంటుందని కావున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కమర్తపు సరిత 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి కాటంనేని వీరభద్రం కాటంనేని వనశ్రీ మరియు షోరూం సిబ్బంది పాల్గొన్నారు

# కూరాకుల పుల్లయ్యకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్ కూరాకుల నాగభూషణం యాదవ్



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కూరాకుల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం వల గురువారం నాడు వారి స్వగ్రామం వి.వెంకటాయపాలెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతోపాటు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొన్నారు. కూరాకుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కూరాకుల పుల్లయ్య గారు లేని లోటు సోదరుడు నాగభూషణం గారికి, కుటుంబానికి తీరని లోటు అని, ఆ బాధ ఏమిటో స్వయంగా నేను అనుభవిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు. వారు యాదవ సంఘానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్, మాజీ ఎంపీపీ బండి సత్యం యాదవ్, మూడుముంతల గంగరాజు పొదిలి యాదగిరి, లక్ష్మీ నరసింహారావు, జంగాల ఉపేందర్ యాదవ్ ఎర్రబోయిన చిన్న వెంకటయ్య యాదవ్, చిత్తారి పుల్లయ్య యాదవ్ వాకదాని కొండలరావు, మురళి యాదవ్ తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు

# కేజీబీవీలకు మహర్దశ

## కార్పొరేట్ తరహాలో ఏడు కేజీబీవీ స్కూల్లో అభివృద్ధి
## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** మంత్రి దామోదర్ రాజానరసింహ, కృషితో నాబార్డ్ సహకారంతో, కేజీబీవీ పాఠశాలలకు మహర్దశ వచ్చింది,రూ, 3, కోట్ల58, లక్షల నిధులతో, మౌలిక సదుపాయాల కల్పన కోసం, నిధులు కేటాయించారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రత్యేక కృషితో, ఆందోల్ నియోజకవర్గం లోని, ఏడు కేజీబీవీ స్కూళ్ల అభివృద్ధికి బహర్దశ రానుంది, రాష్ట్రంలో ఇప్పటికే అందోల్ నియోజకవర్గం, ఎడ్యుకేషనల్ హబ్ గా నిలిచి, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ, ఆదర్శంగా నిలుస్తోంది, దీంతో ఉత్తమ విద్యార్థులుగా, అందరి మన్ననలు పొందుతున్నారు అందోల్ నియోజకవర్గంలోని , అల్లాదుర్గం కేజీబీవీకి రూ, 10, లక్షలు, రేగోడు కేజీబీవీకి రూ, 33,లక్షలు, పుల్కల్ కేజీబీవీ కోసం,42, లక్షలు, టేక్మాల్ కేజీబీవీ కోసం, రూ, 42, లక్షలు అందోల్ కేజీబీవీ కోసం రూ, 110, లక్షలు, రాయకోడు కేజీబీవీ కోసం, రూ, 60 లక్షలు, తాటిపల్లి కేజీబీవీ కోసం, రూ,61, లక్షలను మంజూరు చేశారు, కేజీబీవీ పాఠశాలల్లో, విద్యార్థుల సంఖ్యకు సరిపడే విధంగా, అదనపు తరగతి గదులను నిర్మించడానికి, పాఠశాలలోని, మరమతుల కోసం,రూ,3 కోట్ల58, లక్షలతో, ఈ నిర్మాణ పనులను చేపట్టడానికి, ఈ నిధులను వినియోగించడానికి కేటాయించారు...

# వికారాబాద్,క్రీస్తు జన్మదిన సందర్భంగా నిజమైన ప్రేమ కనుపరిచిన నాయకులు





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 25(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: వికారాబాద్ టౌన్ చర్చిలో,క్రిస్మస్ వేడుకల్లో అరుదైన చిత్రం నాయకులు ఎన్నికలప్పుడే పోటీ పడాలి.. తరువాత మనమంతా ఒక్కటే అని చాటి చెప్పాలి ... అప్పుడే స్నేహపూర్వ వాతావరణం నెలకొంటుంది. గ్రామాల్లో కూడా నాయకులు కక్షలు పెట్టుకోకుండా ఇలా ఎన్నికల తరువాత కలిసి మెలిసి ఉండండి ఇదే నిజమైన ప్రేమ లోక రక్షకుడు అయినా ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్, లొ పాల్గొన్న మాజీ, రన్నింగ్ ఎమ్మెల్యేలు, ఇది నిజమైన ఆనందం కాదా ఇది నిజంగా నిజమైన ఆనందమే అందుకు ఈ చిరునవ్వే ఆనందానికి సంతోషానికి కారణమని చెప్పుకోవచ్చని తెలుస్తోంది ఇందులో దైవ సేవకులు పెద్దలు నాయకులు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

# ఖమ్మంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న డా తుమ్మల యుగంధర్



ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 25 (ప్రజాబలం) ఖమ్మం నగరంలో నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు జూ× చర్చ్, గ్రేస్ మినిస్ట్రీస్, బెరాకా చర్చ్, కల్వరి మినిస్ట్రీస్, ఎల్ షద్దాయ్ తదితర పలు ప్రార్థనా మందిరాలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారుఈ సందర్భంగా డా. తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం క్రైస్తవులకు ఆనందం, ఆశ మరియు ప్రేమను పంచే రోజు అని పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి సత్యం సేవా భావాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. అలాగే చెడు వ్యసనాలను విడిచిపెట్టి, క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు ప్రపంచంలో శాంతి నెలకొనాలని, సమాజంలో ప్రేమ ఐక్యత పెరగాలని కోరుకుంటూ ఖమ్మం నగరంలోని క్రైస్తవ భక్తులందరికీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , తుంపాల కృష్ణ మోహన్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




# నాపై కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
# వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటా

**పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదు.**

**పత్రికల్లో మీడియాలో తప్పుడు ఆరోపణలు ప్రచురించిన పత్రిక రిపోర్టర్లకు లీగల్ నోటీసులు.**

**జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,**



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 25**రాజకీయ పార్టీ నాయకులు కొంతమంది విలేకరులు నాపై కావాలని రాజకీయంగా నన్ను ఇబ్బందులు గురిచేయాలనే ఉద్దేశంతో నాపై, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం శివారులో గల అంజన టౌన్ షిప్ పైన తప్పుడు ఆరోపణలు రాతలు రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని చట్టల ద్వారా వారికి సమాధానం చెప్తానని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అన్నారు. తన నివాసంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించి రాజేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కొనే దమ్ము లేక కొంతమంది ఒక పత్రిక ఒక మీడియా ఛానల్ విలేకరులను ఆసరా తీసుకొని నాపై తప్పుడు రాతలు రాపిస్తున్నారని అన్నారు.

అంజన టౌన్ షిప్ పైన తప్పుడు వీడియోలు తప్పుడు రాతలు విలేకరులకు లీగల్ నోటీసులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు గురిచేస్తూ అంజన టౌన్షిప్ పై ఎంతోమంది ఫిర్యాదులు చేశారని ప్రభుత్వాధికారులు వచ్చి ఎలాంటి ప్రభుత్వ భూమి అంజన్న టౌన్ షిప్ లో లేదని నిర్ధారించిన కానీ కొంతమంది అందులో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలను నన్ను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం అంజన టౌన్ షిప్ లేఔట్ ప్రారంభించినప్పుడు అన్ని రకాలుగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే అందులో క్రయవిక్రయాలను ప్రారంభించామని అప్పటినుండి ప్రభుత్వం ఏ విధంగా అయితే లేఅవుట్ పర్మిషన్ ఇవ్వడానికి ఎలాంటి అర్హతలు ఉండాలో అన్ని పత్రాలు సంబంధిత అధికారులకు సమర్పించిన తర్వాతనే ప్రారంభించామని రాజేశ్వర్ రావు తెలిపారు. ఒక మీడియా ఛానల్ ఒక పత్రిక రిపోర్టర్ ను అడ్డుపెట్టుకొని నా పైన తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదని రాజేశ్వరరావు హెచ్చరించారు.

# వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతంలో పిచ్చికుక్క హల్ చల్.

**21 మంది భక్తులను గాయపరచిన పిచ్చికుక్క.**

**నిద్రమత్తులో వేములవాడ మున్సిపల్ అధికారులు.**





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న వేములవాడ పట్టణంలో గురువారం రోజున రాజన్న భక్తులు తీవ్ర భయాందోళనలకు గురి అయ్యారు. వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్లో ఒక పిచ్చికుక్క హల్ చల్ చేస్తూ కనబడిన భక్తులపై దాడికి తెగబడింది. ఈ సంఘటనలో రాజన్న దర్శనానికి వచ్చిన సుమారు 21 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రాజన్న దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జాతర గ్రౌండ్ సమీపంలో ఉండగా ఒక్కసారిగా పిచ్చికుక్క వారిపై దాడి చేసింది. పిల్లలు, పెద్దలు, మహిళలు, అనే తేడా లేకుండా వెంటాడి మరీ కరవడంతో అక్కడ ఒక్కసారిగా భక్తులు కలవరపాటుకు గురి అయినారు. గాయపడిన వారందరినీ వెంటనే చికిత్స నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆలయ పరిసర ప్రాంతంలో, జాతర గ్రౌండ్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వీధి కుక్కలు, పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్న వేములవాడ మున్సిపల్ అధికారులు పట్టించుకున్నా పాపన పోవడం లేదని, గతంలో కూడా గాంధీనగర్ ప్రాంతంలో ఒకేరోజు పిచ్చికుక్క 16 మందిని కరిచి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా వేములవాడ పట్టణ ప్రాంతంలో కుక్కలను మున్సిపల్ అధికారులు నిద్రలేచి నియంత్రించాలని పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు కోరుచున్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన వేములవాడ విస్డం పాఠశాల విద్యార్థులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే 72వ కబడ్డీ పోటీలకు వేములవాడ పట్టణానికి చెందినటువంటి విస్డం స్కూల్ విద్యార్థినిలు కే. శ్రీనిధి, ఆర్. రిషిక ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని చందు తెలిపారు. కబడ్డీ క్రీడలకు విద్యార్థుల ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు పట్టణంలోని పుర ప్రముఖులు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో క్రీడల్లో విద్యార్థులు మరింతగా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి చంద్రశేఖర్, డైరెక్టర్లు రాకేష్, అనిల్ మరియు విద్యార్థిని ,విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భీమన్నను దర్శించుకున్న వరంగల్ ఎమ్మెల్సీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అర్బన్ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ని వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్సీ ఆలయానికి రాగానే ఆలయ ఈవో ఎల్. రమాదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలయ మంటపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామి వారి శేష వస్త్రం, లడ్డు ప్రసాద్ అని ఎమ్మెల్సీకి అందజేశారు. భీమేశ్వర స్వామిని దర్శించుకున్న బీకార్ డిఐజి పోరిక సుధీర్ కుమార్. గురువారం రోజున వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామిని బీహార్ రాష్ట్ర డిఐజి పోరిక సుధీర్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మంటపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ డిఐజి కి శేష వస్త్రం కప్పి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



# జర్నలిస్టుల విభజన సరికాదు.

**ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.**

**వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ**



**డిమాండ్. వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులను, రిపోర్టర్లను, డెస్క్ జర్నలిస్టులుగా విభజించడం సరికాదని, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని టి యు డబ్ల్యూ హెచ్ 143 వేములవాడ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 252 ను సవరించి, డెస్క్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రి డిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన కోరారు. అలాగే డెస్క్ జర్నలిస్టులకు బస్సు పాసులు అంశంపై సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మీడియా రంగంలో రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు ఇద్దరూ వర్కింగ్ జర్నలిస్టుల కిందికే వస్తారని తెలిపారు. అలాంటి వారిని విభజించడం సమంజసం కాదన్నారు. ఒకరిని ఎక్కువగా, మరొకరిని తక్కువగా చూసేలా మీడియా అకాడమీ, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం తగదని ఆయన ప్రశ్నించారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరుతో కొత్త కార్డులు జారీచేస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది జర్నలిస్టులను రెండవ తరగతి పౌరులుగా చూడడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న అక్రిడిటేషన్ హక్కును హరించడం తగదన్నారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇళ్ల స్థలాల కేటాయించే విషయంలో (స్క్రీనింగ్ చేసేందుకే ఈ విభజన అన్న అనుమానాలు జర్నలిస్టుల్లో వ్యక్తం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జర్నలిస్టులకు అన్ని విధాల సంక్షేమ ఫలాలు అందించి జర్నలిస్టు పక్షపాతిగా సేవలు అందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ పిలుపుమేరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 252 ను సవరించి జర్నలిస్టులు హక్కులను కాపాడాలని, లేనిపక్షంలో జిల్లా, మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని మహమ్మద్ రఫీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జర్నలిస్టులంతా ఈ ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వేములవాడలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ బిజెపి రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ తనదైన శైలితో భారతదేశ అభివృద్ధిలో కొత్త బాటలు వేసిన ఆలోచనపరుడు, భారతదేశంలో పోక్రాన్ అను పరీక్షలతో అగ్రదేశాల వెన్నులు వణుకు పుట్టించే పరాక్రమ యోధుడు, పాకిస్తాన్ వంటి దేశాన్ని కార్గిల్ యుద్ధంలో మట్టి కరిపించిన ఉక్కుమనిషి, గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రహదారి సౌకర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు భారత ప్రజలకు విద్య, వైద్యం ఉచితంగా అందాలనే బలమైన నిర్ణయం తీసుకున్న మహానుభావుడు భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, నమలికుండుపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ (బిజెపి మండల ఉపాధ్యక్షుడు) నాగయ్య పల్లి వార్డ్ మెంబర్ తోట శేఖర్, (మండల ప్రధాన కార్యదర్శి), నమలి గుండుపల్లి వార్డు మెంబర్ జిట్టబోయిన మల్లేశం, మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి, జంగం నరేష్, బండ గోపాల్, సీనియర్ నాయకులు గుజ్జల్ల గంగారెడ్డి, శేఖర్, కట్ట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com